RNI APTEL / 2006 / 17980 POSTAL REGD. VSP / 142 / 2018 - 2020


# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU TELUGU FORTNIGHTLY REGD.NEWS PAPER

PUBLISHED FROM VISAKHAPATNAM. ఎడిటర్ : వై.కనకరాజు

www.christavanaadu.weebly.com ● christavanaadu@gmail.com ● fb : christavanaadu

Br.YKR : 7981542666 | Br.YLR : 9985656511 | Br.YDR : 9866113513

సంపుటి Vol 13 | సంచిక No 20 | 2019 జూన్ June 1-15 | పేజీలు Pages 8 | వెల Rate ₹ 5


CHRISTAVANAADU,
P.B.No. : 2, Old Dairyfarm(Po),
Adarsh Nagar,
Visakhapatnam - 530 040.

యేసుక్రీస్తు అందరికి ప్రభువు ★



**వరపుత్రుడు**

ఈయన నేనేర్పరచుకొనిన నా కుమారుడు ★

లోకంలో శరీరానుసారంగా జీవించేవారిని వరపుత్రుడనదగునా?! అలా అన్నవారు అన్పించుకున్న వారు శాపాలను కొని తెచ్చుకున్నవారే. జాగ్రత్తసుమా!

2లో



రూపమనే వ్యామోహం నుంచి బైటపడితేగాని దైవమంటే మనకర్థం కాదు.

**- డా.గరికపాటి నరసింహారావు**




కులపిచ్చి పోవాలి. క్రైస్తవుల్లో అందుకు చోటే లేదు. మనకే కులముంటే అది దేవునికున్నట్లేగా

**- బిషప్ ఎం.ఎ.పాల్**
విశాఖపట్నం.



నమ్మినోన్ని మోసం చేయటం తప్పు... మోసాన్ని నమ్మడం ఇంకా తప్పు

**- వెంకటేష్**
'గోపాల గోపాల' చిత్రంలో




**అనూహ్య విజయంతో.. వినూత్న ఆలోచనలతో ..అబ్బురపరచే పాలన అందిస్తానన్న భరోసానిస్తూ ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారంగావించిన**

**శ్రీ వై.ఎస్.జగన్మోహన రెడ్డి గార్కి అభినందనలు**


**- క్రైస్తవనాయకులు, సేవకులు & విశ్వాసులు, తెలుగు రాష్ట్రాలు.**

## క్రైస్తవుల 'పర్సంటేజీ' పెరిగే అవకాశమొచ్చింది : డా.ఆర్.ఎస్.జాన్



విజయనగరం : స్థానిక సిమ్స్ ప్లాటినం బాప్టిస్ట్ చర్చ్ సెక్రటరీ డా.ఆర్.ఎస్.జాన్ ఓ కూడికలో మాట్లాడుతూ అధికారికంగా మన పర్సంటేజీ పెంచుకునే అవకాశం రాబోతుందన్నారు. జనాభాలెక్కలు జరిపే సంవత్సరం దగ్గర పడుతుందన్నారు. ఆ యా వివరాలు సేకరించేటప్పుడు కులం తర్వాత రిలీజియన్ అన్న దగ్గర క్రిస్టియన్ అని నమోదు చేసుకుంటే చాలన్నారు. తద్వారా రాబోయే ప్రభుత్వ గెజిట్‌లో క్రైస్తవుల శాతం అమాంతం పెరుగుతుందన్నారు. మన శాతం పెరగడంవల్ల ప్రభుత్వపరంగా అనేక రాయితీలు, సౌలభ్యాలు పొందే వీలుందనీ అన్నారు. కాబట్టి ప్రతివారూ తమతమ సంఘాల్లో ఈ సంగతిని తెలియజేయాలని, జనాభా లెక్కల్లో క్రిస్టియన్‌గా నమోదు చేసుకోవాలని పిలుపిచ్చారు డా.ఆర్.ఎస్.జాన్.

## ప్రశ్నలు



**పాత నిబంధన**

1. **'దానియేలు' గ్రంథమునకు గ్రంథకర్త ఎవరు?**
   పాతనిబంధన నుండి రెండు రిఫరెన్సులివ్వండి

**నూతన నిబంధన**

2. **పేతురు 'తాను చెప్పినది తానెరుకయే చెప్పెను' ఎరుగక చెప్పినదేమిటి?**

**జవాబులు జులై 1-15 'క్రైస్తవనాడు'లో**

బహుమతి : వాట్సప్/పోస్ట్‌కార్డ్ ద్వారా జవాబులు 'క్రైస్తవనాడు'కు ఎవరు ముందు పంపితే వారికి రూ.500/-లు చొప్పున ఎంఓ ద్వారా పంపుతాం. **డా.జాన్ దేవదాస్,** హైద్రాబాద్

## ప్రపంచ ప్రార్థనంటూ... ప్రార్థనకు 'హద్దులు' నియమిస్తారా?!



'క్రైస్ట్ కేర్ ఎన్ క్యూర్ మినిస్ట్రీస్' వ్యవస్థాపకులు బిషప్ ఎం.మోహనరావు 'ప్రపంచ ప్రార్థన'కు సంబంధించి జరుగుతున్న విషయాలపై ఆగ్రహం వ్యక్తపరచారు. ఐక్యంగా అంతా ఒకేచోట చేయాల్సిన ప్రార్థనను విశాఖలో ప్రాంతాల వారిగా విడగొట్టి ఏర్పాటు చేస్తున్న విధానాన్ని ఆయన తప్పుబట్టారు. 'టౌన్' అంటూ విశాఖలో కొంత భాగాన్ని విభజించి ఓ గుంపుగా ఏర్పడి ప్రార్థన జరుపుతున్నవారు ఎందుకలా జరుపనిశ్చయించారో వారికే తెలియాలన్నారు. ఇకపైనైనా అందరూ సమిష్టిగా కూడి ఏకీభవించి ఒకేచోట 'ప్రపంచ ప్రార్థనా దినాన్ని' జరపాలని ఆకాంక్షించారు. ఇది అత్యధికులకు ఆమోదయోగ్యమైనదేనని చెబుతున్నారాయన. ప్రార్థన జరుపుతున్న వారి స్పందనేంటో వేచి చూడాల్సిందే!




ప్రభు రాకడ అంటూ మేల్కొలిపే సేవకు సాక్షి...

**రెవ.డా.ఈలి మెషెక్ జార్జిరాజు!**

(చివరి పేజీలో)

## 'చర్చ్ ఆఫ్ క్రైస్ట్' బోధలకే ప్రాధాన్యం : సామ్యూల్ రాజు



**తూ.**గో.జిల్లా బిక్కవోలు కేంద్రంగా, విశాఖలోనూ బైబిల్ కాలేజీ స్థాపించి సేవలందిస్తున్నారు బ్రదర్ ఎం.సామ్యూల్ రాజు. 'చర్చ్ ఆఫ్ క్రైస్ట్ (క్రీస్తు సంఘము)' బోధలకు తప్ప మరెటువంటి బోధలనూ ఆయన ఆమోదించరు. అలా నిబద్దత కలిగి క్రీస్తు సంఘ బోధల కోసం పోరాడుతున్న ఎం.సామ్యూల్ రాజు అనేకులకు సహాయ సహకారాలను అందించుటలో మాత్రం వెనుదీయరు. ఆయన, ఆయన కుమారులు, అల్లుడు నిరంతరం సేవలో జిల్లాలు దాటి వెళ్తూనే ఉంటారన్న సాక్ష్యం పొందారు. 'చర్చ్ ఆఫ్ క్రైస్ట్' డైరెక్టర్లలో ఎం.సామ్యూల్ రాజులా బోధలు చేసేవారు, ఇతరులకు సహకరించేవారు కనబడరన్నది వారిని దగ్గరగా ఎరిగిన వారు చెబుతుంటారు.



**శ్రీ మైలాబత్తుల రాజరత్నం మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో**


**శ్రీమతి మేరీ రాజరత్నం జ్ఞాపకార్థ కూడిక**

(చివరి పేజీలో)

## శ్రీలంకలో సంఘాలకు సహాయమందిస్తున్న ఆలీవర్!



**ఉ**గ్రమూకల దాడి వల్ల శ్రీలంకలో సంఘాలకు, విశ్వాసులకు జరిగిన నష్టం తెలిసిందే. విశాఖలోనున్న క్రైస్తవ నాయకుల్లో ఒకరైన ఆలీవర్ రాయి గత నెలలోనే శ్రీలంకకు మరికొంతమందితో కలసి వెళ్ళి సహకరించారని తెలిసింది. మరికొంత సహాయమందించేందుకు ఈనెల 3వ వారంలో మరొకసారి శ్రీలంక వెళ్లనున్నారు. ఆ యా ప్రాంతాలను చూసి అక్కడ జరిగిన నష్టంలో కొంతైనా పాలుపంచుకోవాలన్న ఆసక్తితో మరికొంతమందిని కలుపుకొంటూ సహాయమందించాలని ఆశిస్తున్నారు ఆలీవర్ రాయి. ఇప్పటికే తామందించిన సహాయాన్నిబట్టి ఆ యా ప్రాంతాలనుంచి సేవకులు, విశ్వాసులు ఫోన్‌లు చేస్తూ కన్నీళ్ల పర్యంతమై కృతజ్ఞతలు తెలుపుతున్నారని ఆలీవర్ రాయి చెప్పారు. ఆలీవర్ రాయితోపాటు వెళ్లినవారిలో విశాఖకు చెందిన రెవ.డా.పి.యేసుపాదం, రెవ.ఎం.జోసఫ్ ప్రకాశ్ తదితరులున్నారు.




సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము ★



# వరపుత్రుడు

'పరలోకానికి' సంబంధించిన సంగతులను గూర్చి 'నరలోకంలో' అనేక వివాదాలు పుడుతున్నాయి. పుడుతూనే ఉంటాయి. ఇది చరిత్ర చెప్పిన నిజం. అందుకు పరిశుద్ధ గ్రంథమే ఓ సాక్ష్యం.

వివాదాలను రూపుమాపాలంటే అందుక్కారణం కూలంకషంగా ఎరగాలి. సమస్యను సామరస్యంగా పరిష్కరించాలి. అదే దైవిక సంబంధమైనదైతే?! పరిష్కరించేందుకు దైవగ్రంథాన్ని దైవచిత్తానుసారంగా ఎరగాలి. అందులో దేవుని మనసుంది. ఆ మనసేంటో ఎరిగిన వారు మాత్రమే ఆయన్ను గూర్చి మిగతా వారికి తెలుపగలరు. దైవ గ్రంథమైన పరిశుద్ధ గ్రంథం ఎరగాలంటే దేవుని ఆత్మ కలిగుండాలి. **(మొదటి పేజీ తరువాయి)**

ఇందుకు పరిశుద్ధ గ్రంథమే స్వసాక్ష్యమిచ్చుకుంది. అదేదనగా....

**ఆత్మానుసారులు ఆత్మ విషయములను 'మనస్కరింతురు'.** ★

దేవుడు ఆత్మని పరిశుద్ధ గ్రంథం చెబుతుంది. ఆయాత్మను గూర్చి ఎరగాలంటే శరీరానుసారమైన మనస్సుతో జీవిస్తూ ప్రయాసపడేవారికి సాధ్యం కానిదని చెప్పగలం. ప్రతివారిలోను ఆత్మ ఉందని, అది దేవుడు పెట్టిన దీపమని పరిశుద్ధ గ్రంథం చదువుతున్నవారికి తెలుసు. ఆయాత్మనే 'ఆర్పకుడి' అని దేవుడు మనల్ని హెచ్చరించిన సంగతీ క్రైస్తవులు పరిశుద్ధ గ్రంథంలో చదవక మానరు. అందువల్ల దేవుడు మనందరిలో ఉంచిన తన ఆత్మను ఆర్పుకోకుండా ప్రతిదినం వెలిగించుకుంటూ మన వెలుగు లోకాన ప్రకాశింపజేయాలి. ఇందుకు విరుద్ధంగా మీ జీవితాలున్నట్లైతే మీరు క్రైస్తవులు కారు. అట్టివారు కేవలం క్రైస్తవులన్పించుకుంటున్న వారు.

దైవాత్మ చెప్పు సంగతులను ఎరగాలంటే ఆయన మనలో దీపంగా పెట్టిన ఆయన ఆత్మను ఆరిపోకుండా వెలిగించుకోవాలి. ఆ బాధ్యత మనపైనే ఉందన్నది గమనార్హం. ఇలా బ్రతికేవారికే పరిశుద్ధ గ్రంథంలోగల దేవుని మనస్సు అవగతమౌతుంది. వారే దేవుని ఉద్దేశ్యాలను లోకంలో అందరికీ వినిపిస్తూ కన్పడేట్లు ఆవిష్కరించగలరు. ఇందుకూ పరిశుద్ధ గ్రంథమే సాక్ష్యం.

**దేవుని ఆత్మ 'అన్నిటిని' దేవుని 'మర్మములను కూడ' పరిశోధించు చున్నాడు.** ★

చదివారుగా! దేవుని ఆత్మను ఆర్పుకోక వెలిగించుకుంటూ దినదినానికి తమ ప్రకాశాన్ని లోకాన ప్రసరింపజేసుకున్న వారికి పరిశుద్ధ గ్రంథంలో గల దేవుని మనస్సు సుళువుగానే అర్ధమౌతుంది. అట్టివారు దేవుని దేవునిగానే లోకానికి ప్రకటిస్తారు. దేవునితో ఎవర్నీ సమం చేసేందుకిష్టపడరు. చేయరు కూడా.

లోకంలో జీవించే కొద్దిపాటి జీవితానికే సుఖ భోగాలందించేందుకు ప్రయాసపడువారే ఇష్టారాజ్యంగా వ్రాస్తారు.. చెబుతారు. దేవుని, ఆయన కుమారుడైన యేసుక్రీస్తుని లోకంలో శరీరానుసారంగా జీవించేవారితో సమానునిగా చేస్తారు. తద్వారా పొగిడించుకున్నవారూ, పొగడినవారూ శాపగ్రస్తుల వుతున్నారు. ఎందుకంటే నా మహిమను మరి ఎవనికి ఇచ్చువాడనుకానని దేవుడే పరిశుద్ధ గ్రంథంలో వ్రాయించారు. అలాగే 'ఇతను సమానుడని ఎవని నాతో సమానునిగా చేయుదరనీ' దేవుడు మనల్ని ప్రశ్నించిందీ చదువగలం. కాబట్టి జాగ్రత్త!

ఈ లోకానికి మన ప్రభువైన యేసుక్రీస్తే ఓ వరం. ఇది పరిశుద్ధ గ్రంథం సంపూర్ణంగా ప్రకటించింది. అందుకెన్నో రుజువు లున్నాయి.. ఆధ్యాత్మికంగా భౌతికం గానూ. అందువల్ల డబ్బుకోసమో, మరింకదేనికోసమో ఎట్టి ప్రలోభాలకు క్రైస్తవులు గురియై ఎవరిని గూర్చి దేవునికి సాటియైనవానిగా, వరపుత్రునిగా చెప్పరు.. వ్రాయరు.

'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చెబుతున్నదదే. 'మనకు కుమారుడను గ్రహించబడెనని' యెషయా గ్రంథంలో వ్రాసింది చదువుతున్నాం. ఆ కుమారుడే యేసుక్రీస్తని క్రొత్త నిబంధన గ్రంథము 'సంపూర్ణంగా' బయల్పరచింది. సర్వలోకులకు తండ్రియైన దేవుడు ఆ కుమారున్నే ఏర్పరచుకొన్నానని చెప్పిన దేవుని మాటను మొదటే ఈ ఆర్టికల్లో మీరు చదివారు. ఇంతగా పరిశుద్ధ గ్రంథంలో దేవుని మనసు ఆవిష్కారమౌతున్నా అనేకులు గ్రహింపకున్నారెందుకో ఆలోచించాలి. ఒకడు అదిగో యేసుహస్తం దిగొచ్చుట చూస్తున్నానంటాడు. మరొకామె పిచ్చిపిచ్చి పదాలు వల్లెవేస్తూంటుంది. మరొకడు రాత్రే హస్తం ముట్టిందంటాడు. మరో పిచ్చోడు ఇంకాస్త ముందుకెళ్లి పరలోకానికి ప్రభువే తీసుకెళ్లాడంటాడు. నరకాన్నీ చూసానంటాడు. ప్రభువూ నేనూ ఇష్టానుసారంగా ఎప్పుడు పడితే అప్పుడే మాట్లాడుకొంటామన్నవారూ ఎక్కువే. ప్రభువు చెబితేనే ఇవన్నీ చేస్తున్నానంటాడు ఒకడు. ఈ రాత్రే మరో మార్మాన్ని ప్రభువు వచ్చి చెప్పాడంటాడొక మూర్ఖుడు. క్రొత్త క్రొత్త విషయాలు, ఈ లోకసంబంధ స్థిరచరాస్తుల విషయాలు, కాలేజీల విషయాలు ప్రభువే మాతో చెప్పాడంటూ వాటిని కూర్చుకొంటూ, పోగేసుకుంటూ 'పోతున్నా'రెందరో! ఇవన్నీ దైవసంబంధాలు కావని అందరూ ఎంత వేగంగా ఎరిగితే అంత మంచిది. దేవుని ఆత్మ దేవుని సంగతులే చెబుతుంది. దేవుని కార్యాలను బయల్పరస్తుంది. అవి మానవులకందనివి. పరిశుద్ధ గ్రంథం అట్టి సాక్ష్యాన్నే ఇచ్చింది. పైన చెప్పుకున్నట్లు లోకసంబంధమైన వాటిని గూర్చి దైవాత్మ చెప్పదు, బయల్పరచదు. లోకసంబంధ చరస్థిరాస్థులు మనకంటే ఇతరులకెన్నో ఉన్నాయి. వాటిని వారు మనకంటే ఎక్కువే పొందారు. కాలేజీ లున్నాయి. వాటిని నిర్వఘ్నంగా నడుపుతూనే ఉన్నారు.

మనుషులు సుళువుగా చేస్తున్న వాటినే దేవుని ఆత్మ బయల్పరుస్తూ చేయుటకు సహకరిస్తుందా? ఆలో చించాలి. అవి నడుపుటకు, పొందుటకేనా దేవుని ఆత్మ! ఇది చాలా విడ్డూరం.. కాదు కాదు ఘోరం. భౌతికావసరాలకు దైవాత్మ సహాయం కోరేవారు దేవుని మనసెరుగనివారే. ఇతరులకు వారికి తేడాయేలేదు. దేవుని కార్యాలు బలమైనవి.. ఘనమైనవి. అవి మనలో చేసి లోకానికి చూపుతారు దేవుడు. తద్వారా తన్ను తాను మహిమ పరచుకోవాలనుకుంటారు. అందుకే యేసు పలికిన మాట మీకోసారి గుర్తుచేస్తున్నా... మనుష్యులకు 'అసాధ్యమైనది' 'దేవునికి సాధ్యం'. దేవుడు మనయెడల కలిగున్నదాన్ని మాత్రమే మనజీవితాల్లో నెరవేరేట్లు కోరాలి. అవి అనూహ్యమైనవి అజరామరమైనవని గుర్తించండి. సామాన్యంగా అన్పించేవి, ఇతరులిప్పటికే చేస్తున్నవి, చేయ సంకల్పించినవే మీరూ చేయాలన్న ఉత్సుకత చూపకండి. చూపితే దేవుని కార్యాలు మీ జీవితాల్లో చూడలేరు. దేవుడు ఎవరికీ కన్పడరంటే మనలో చాలా మందికి పట్టరాని కోపమొస్తుంది. ఎందుకంటే అట్టి బోధల్తో కాలం వెల్లబుచ్చేసారిప్పటికే. ఈయన నేనేర్పరచుకొనిన నా కుమారుడు' అని మొదట్లోనే యేసుక్రీస్తుని గూర్చి చదివారుగా..! అప్పుడే దేవుడు మరోమాట కూడా అన్నారు. అదీ చదవండి.

**ఈయన మాట వినుడని యొక శబ్దము ఆ మేఘములో నుండి వచ్చెను.** ★

ఇప్పుడాలోచించి చెప్పండి. తండ్రియైన దేవుడు తన ప్రియకుమారుడైన యేసు మాటను వినమంటున్నారా?' లేక కనబడుతూ చెబుతాడంటున్నారా? దేవుడు వ్రాయించిన మాటలే మనం చదవాలి. వాటిద్వారా దైవచిత్తాన్ని ఎరగాలి. లోకానికి ప్రకటించాలి. పరిశుద్ధ గ్రంథంలో అనేక చోట్ల వినమనే ఉంది. యేసుకూడా చదవలేదా అనే ప్రశ్నించారు. ఆయనే ఇప్పటివరకు కనబడి అందరికీ చెప్పేదుంటే ఇక పరిశుద్ధ గ్రంథమెందుకు? వృథాయేగా? కొన్నివందల సంవత్సరాలు దేవుడు 'దీర్ఘశాంతముతో' వేచియుండి లేఖనాలను వ్రాయించి భద్రపరచి ఉంచుట వెర్రితనమేగా? దేవుడు ప్రతిరోజూ ప్రతివానికి కన్పడి చెప్పగల సమర్థుడేగా! అలా కన్పడి చెప్పేబదులు పరిశుద్ధ గ్రంథమెందుకు వ్రాయించారు? ఆలోచించాలి. ఈ రోజు ఎవరికైనా ఎద్దైనా క్రొత్త విషయం చెప్పారంటే పరిశుద్ధ గ్రంథంలో దాన్ని వ్రాయించుట దేవుడు మరచారనేగా అర్థం. మతిమరపువాడు దేవుడెట్లవగలడు? ఆలోచించాలి. కాబట్టి తప్పుడు రాతల్తో, బోధల్తో దేవుని మనతో సమానునిగా చేయకండి.

**అందుకు యేసు నీవు దేవుని వరమును - నాకు దాహమునకిమ్మని నిన్ను అడుగుచున్నవాడెవడో అదియు ఎరిగియుంటే నీవు ఆయనను అడుగుదువు.**★

పై వాక్యంద్వారా స్వసాక్ష్యమిచ్చుకున్న మన ప్రభువైన యేసుక్రీస్తు దేవుని వరము. ఆ వరమే మన పాలిట రక్షణకు కారణమైంది. ఇది దేవుని వలన మనకు దయచేయబడిన 'ఉచిత కృప'. ఇది పరిశుద్ధ గ్రంథం లోకానికి వెల్లడిచేసిన 'సత్యము'. దాన్నెరుగుట మనందరికీ అవశ్యం. ఎరిగినదాన్ని ఇతరులకు తెల్పుటే దేవుని పనిచేయుట. ఆ పని మన బ్రతుకుల్లో శక్తిలోపం లేకుండా చేయాలి. మన నుంచి దేవుడు కోరేదదే. మనం దేవుని చిత్తానుసారం ఈ లోకాన జీవించేందుకే ప్రయత్నించాలి. దేవుడే సహాయకులై నడుపుతారు. అప్పుడు పౌలువలే మనం ఇలా అనగలం..

**చెప్పశక్యము కాని 'ఆయనవరమును' గూర్చి 'దేవునికిస్తోత్రము!'** ★

దేవుని వరమైన యేసుక్రీస్తే దైవ పుత్రునిగా లోకానికి వచ్చి 'శకపురుషుడై' తనయందు అనగా క్రీస్తుశకంలో లోకాన్ని పాలిస్తున్న 'దేవుని వరపుత్రుడే' మన ప్రభువైన యేసుక్రీస్తు.

**క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికలుగా తొలినాళ్లనుంచి తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుని అనేక పేర్లతో మహిమ పరుస్తున్నప్పుడు ఇతరుల గ్రంథాల, విశ్వాసాల జోలికి వెళ్లడంలేదు. తద్వారా అనవసర వివాదాలకు దూరంగా ఉంటున్నాం. ఇది సువార్త ప్రకటనలో 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చూపుతున్న మాదిరి. ఆ విధంగా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. మరిన్ని రాసేట్లు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తు చేసుకోగలరని కోరుతున్నాం -ఎడిటర్.**

**ఇద్దరు లేక ముగ్గురు!**

**నా చిన్నప్పుడు ఇద్దరు లేక ముగ్గురు పిల్లలు చాలన్నది ఎక్కువగా వినేవారం, సినిమాల్లోనూ, వీధుల్లోనూ దాని తాలూక ప్రకటనలు చూసేవారం. ఇప్పుడేమో సేవకులకు ఇద్దరు లేక ముగ్గురు పెళ్లాలని వింటున్నాం. ఇది కడు ధౌర్భాగ్యమంటున్నారు దేవుని వాక్యాన్ని తమ జీవనంలో చూపేవారు - బ్రదర్ వై.కనకరాజు, హోలీ బైబ్లిసిస్ట్.**

***<u>పాఠకులకో విన్నపం :</u>*** **'క్రైస్తవనాడు' పేపర్లో కొన్ని ఆర్టికల్స్ గురించి, మరనేక వాక్యానుసార వివరణలు, విషయాలపై "రాబోవు 'క్రైస్తవనాడు' పేపర్లలో" అనిగాని, 'త్వరలో' అనిగాని ప్రకటింపబడుతున్న సంగతి పాఠకులైన మీరు గమనించే ఉంటారు. ఆ యా విషయాలు మేమన్నట్లే వీలునుబట్టి ప్రచురిస్తూనే ఉన్నాం గమనించగలరు. వాటిలో మరికొన్నింటిపై పాఠకుల్లోగల ఆసక్తి, స్పందనబట్టి ప్రచురిస్తుంటాం. అయితే అటువంటి వాటిని గురించి పాఠకులు అడిగితే తప్పక ప్రచురించగలం. అలాగే, దుర్బోధలు చేస్తున్న బోధకులపై 'క్రైస్తవనాడు'లో ఏ ఆర్టికల్ ప్రచురించబడినా దానిపై ఆ యా బోధకులు ఖండనలిచ్చినా లేక ఉత్తరాల ద్వారా పాఠకులైన మీరు కోరినా తప్పక ప్రచురించగలమని మరోసారి ఈ సందర్భానా తెలియజేస్తున్నాం - బ్రదర్ వైకెయార్.**

• christavanaadu@gmail.com • christavanadu@gmail.com • facebook: christavanaadu

• Br Y Kanaka Raju : 7981542666 / 9346960601 • Br Y L Raviraju : 9985656511
• Br Y Dhana Raju : 9866113513

**<u>ANDHRA PRADESH :</u> CHRISTAVANAADU,**
13 - 237, AMBEDKAR NAGAR, OLD POLICE STATION CENTRE,
NR. TIC POINT, ARILOVA, VISAKHAPATNAM - 530 040.

**<u>TELANGANA :</u> CHRISTAVANAADU** C/O A.PREM KUMAR,
1-5-89/6, CSI MISSION COMPOUND, SADASIVPET,
SANGAREDDY DIST - 502 291.

***<u>ఎందుకు?! :</u>***

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! హోలీ బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం హోలీ బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు హోలీ బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



దేవుని వాక్యమే సత్యము.. సకలాశీర్వాదాలకు కారణం. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు దేవునికి స్తోత్రము.

సత్యవాక్య పోరాటంలో...
13వ సంవత్సరం.

బ్రదర్ వై కనకరాజు, హోలీ బైబ్లిసిస్ట్.

# చచ్చేవరకు సేవ!



లోకంలో ప్రతివారు తాము చచ్చేవరకు సేవ చేయాల్సిందే. ఆ సేవ వారి కుటుంబీకుల్ని ప్రభావితం చేయాల్సిందే. లేకుంటే పుట్టుకకు అర్థం లేదంటారు ఆధ్యాత్మికులు, విజ్ఞులు. మనం చేసే సేవ ఇతరులకు మాదిరి చూపాలి. ఎంతో చేస్తేనే సేవ కాదు, ఉన్నంతలో చేసేదీ సేవేనని గుర్తించి సేవ చేస్తూనే ఉండాలి. అట్టివారెక్కువున్న దేశాలే అభివృద్ధికి నోచుకుంటాయి, ఉన్నత శిఖరాలనధిరోహిస్తాయి. అలాంటి వారే చిరకాలం గుర్తుంటారు. మహాత్ములౌతారు, మహోన్నతులుగా గుర్తించబడతారు. అంతగా వారికి గుర్తింపు వచ్చిందంటే అందుక్కారణం- వారు చచ్చే వరకు తమ తోటి వారి కొరకు సేవలందించారు. ప్రపంచ చరిత్రలో అట్టివారెందరో కన్పడతారు. ఎంతసేపూ వారినే తలంచుకొనుట కంటే వారిని బట్టి పురిగొల్పబడి మనమూ సేవ చేయుట మంచిది. గుర్తింపు కోసం సేవ చేసేవారూ లేకపోలేదు. అయితే చేసిందానికి తగిన గుర్తింపు ఎప్పటికైనా రాక మానదు. మన తర్వాతి తరాల్లో దాని గురించి చర్చలు జరగక మానవు. ఆ చర్చలు దారి తప్పుతున్న కొందర్నైనా మార్చక మానవు. మన ముందు తరాల్లో అనేకులు అదే చేసారు. మనం దానికి కొనసాగింపునివ్వాలి. ఇది తరతరాలుగా అప్రతిహతంగా సాగాలి. అట్టి సేవను చచ్చేవరకు చేసి చూపిన యేసుక్రీస్తు మనకు మాదిరి. ఆయన వల్ల ప్రభావితమైన ఆయన శిష్యులు, వారి వల్ల మన ముందుతరం, మనతరం వారు అట్టి సేవకు సాక్షులుగా ఉన్నారు. మన తర్వాతి తరాలూ ఉండేట్లు పునాది మనం వేయాల్సిందే. ఆ పునాదిపై భావి తరాలు కట్టబడాలి. అపుడే మనం క్రీస్తు అనే ఒకే ఒక గురువుకు నిజమైన శిష్యులమవగలం! ఏమంటారు?

(ఇది మునుపటిదే. పాఠకుల కోరికపై కొద్దిపాటి మార్పులతో మరోసారి ఇవ్వడమైనది!)

ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి ★

**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్

**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C* : 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురించగలం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కావద్దని కోరుతున్నాం.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న పరిశుద్ధ గ్రంథ వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు!




రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

హోలీ బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

బ్రదర్ వై.లీలా రవిరాజు



దేవుడు నరులను తల్లి గర్భంలో నిర్మించిన విధానంలో మరో అద్భుత కోణం ఏంటంటే పుట్టబోయే పిల్లలు ఏం అవుతారోనన్న విషయాన్ని చెప్పడం. ఆ వచనాలు మనం పరిశుద్ధ గ్రంథమందు చూడగలం.

**గర్భములో నేను నిన్ను రూపింపక మునుపే నిన్నెరిగితిని, నీవు గర్భమునుండి బయలుపడక మునుపే నేను నిన్ను ప్రతిష్ఠించితిని, జనములకు ప్రవక్తగా నిన్ను నియమించితిని.** ★

యిర్మీయా ఇంకా భూమ్మీద జన్మించలేదు. పుట్టకముందే పుట్టబోయేవాడు ఏం అవుతాడో దేవుడు చెప్తున్నారంటే ఎంతో ఆశ్చర్యంగా ఉంది. అలాగే యేసుక్రీస్తు వారు పుట్టకమునుపే కన్యకయైన మరియ యొద్దకు దేవదూత వచ్చి నీ గర్భంలో పుట్టబోయే వాడు దేవుని కుమారుడును మరియు లోక రక్షకునిగా గుర్తింపబడతాడని చెప్పబడినట్లు మనం పరిశుద్ధ గ్రంథంలో చూడగలం.

**ఇదిగో నీవు గర్భము ధరించి కుమారుని కని ఆయనకు యేసు అను పేరు పెట్టుదువు. ఆయన గొప్పవాడై సర్వోన్నతుని కుమారుడనబడును.** ★

**దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీ కొరకు పుట్టియున్నాడు; ఈయన ప్రభువైన క్రీస్తు.** ★

మన జీవితాల్లో పితరుల నుండి మన వరకు ఇలా ఎవరైనా ఎవరికైనా కనబడి చెప్పారా? అంటే చెప్పలేదనే అంటారందరూ. ఎందుకంటే పుడుతున్న పిల్లలు ఖచ్చితంగా ఏం అవుతారో చెప్పలేకపోతున్న రోజుల్లో మనం ఉన్నాం. పుట్టబోయే వాడు డాక్టరా, ఇంజినీరా, యాక్టరా లేక దేశద్రోహీనన్నది ఉహించలేం. మరి అప్పటి కాలంలో దేవుడు అంత ఖచ్చితంగా ఎందుకలా చెప్పారో గ్రహించాలి. ఇతను ఫలనా ప్రవక్తని, ఇతను రక్షకుడని దేవుడు చెప్పినట్లు పరిశుద్ధ గ్రంథంలో చదువుతున్నాం. ఆ కాలంలో చెప్పినట్లు ఇప్పుడెందుకు చెప్పట్లేదన్నది మిలియన్ డాలర్ ప్రశ్నగానే కన్పడుతోంది. ఈ విషయమై ఇప్పట్లో దేవుడెందుకు చెప్పట్లేదని ఆలోచిస్తే ఈ విషయం అవగాహనకొస్తుంది. అదేదనగా.. ఆ విధంగా ఇప్పట్లో మనకోసం మన తల్లిదండ్రులకు దేవుడు ఎవరితోనైనా తెలియజేస్తే, దేవుని మరిచి, తెలియజేసేందుకు దేవుడు వాడుకొన్న వ్యక్తిని పూజించ మొదలుపెట్టుట ఖాయం. తద్వారా దేవునికి రావాల్సిన మహిమను మనుష్యులే పొందుతారు. ఇది దైవ చిత్త వ్యతిరేకం. ఆనాడైతే దేవుని దగ్గరనుండి తమ యొద్దకు కబురు తీసుకువచ్చిన దేవదూతలను వారు పూజించక కబురు పంపిన దేవుని మాత్రమే వారు ఘనపర్చారు, మహిమపర్చారు, పూజించారు. దేవునికి అందవలసినది దేవునికే చెందాలి. అందుకే తన పరిశుద్ధ గ్రంథంలో.....

**నా మహిమను నేను ఎవనికిని ఇచ్చువాడను కాను.** ★

ఇక్కడ ఇంకోవిషయం తెలుసుకోవాలి మనం. పుట్టిన బిడ్డ ముందుగానే ఫలనా పనిలో అభివృద్ధి చెందుతుందని మనకు తెలిస్తే.. ఇక ఆ బిడ్డ బాగోగులు పట్టించుకుంటామన్నది సందేహమే. ఆ బిడ్డ ఎలా తిరిగినా చివరకు అభివృద్ధి చెందుతారని దేవుని యొద్దనుండి వర్తమానం వచ్చింది కాబట్టి ఆ బిడ్డ తప్పనిసరిగా అభివృద్ధి చెందుతారనే భరోసా మనకు వచ్చేస్తుంది. భవిష్యత్తులో ఆ బిడ్డ ఏం అవుతారో తెలియకపోతే ఆబిడ్డని జాగ్రత్తగా పెంచుటయేకాక అవసరమైన ప్రతి దానిని అందించి బహు ప్రియముగా చూసుకుంటాం.

ఇక ముందు చెప్పబడిన యిర్మీయా, యేసుక్రీస్తు మొదలగు వారి జీవితాలు లోకానికి మేలుకరంగా దేవునికి మహిమార్థంగా ఉంటాయి కాబట్టే భవిష్యత్తు ఎరిగిన దేవుడు వారు పుట్టుకమునుపే ఆ వర్తమానాలు వారి తల్లిదండ్రుల యొద్దకు పంపారని గ్రహించాలి. ఎందుకంటే వారి తల్లిదండ్రులు దేవుని యందలి భయము, లేఖనాలను హృదయాల్లో భద్రపరుచుకొనే జీవితం గలవారు. కాబట్టే వారి యొద్దకు దేవుని వర్తమానం తీసుకొచ్చిన దూతలను వారు పూజించలేదు. ఇది చాలా ప్రాముఖ్యమైన సంగతి. ఎందుకంటే నేడు ఎందరో అబద్ధబోధకుల్ని, సన్యాసుల్ని, స్వాముల్ని పూజించుట చూస్తున్నాం. ఏ వ్యక్తీ లేక దేవుడు పంపిన ఏ దూతయైనా పూజార్హులు కారు. దేవుడొక్కడే పూజార్హుడని పరిశుద్ధ గ్రంథాన్ని బట్టి మనం గ్రహిస్తూ ఆచరిస్తున్నాం. అలా దేవుని మహిమను తెలుసుకొనే వారు నేటి దినాల్లో బహు కొద్ది మందే కన్పడుతుంటారు. దేవుని చిత్తాన్ని గ్రహిస్తూ పుడుతున్న పిల్లలను ఎంతో జాగ్రత్తగా దేవునిలో పెంచాలే తప్ప లోకంలో కాదని గుర్తెరగాలి.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**సం॥ చందా ₹ 200.** చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 7981542666 / 9866113513 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమ త్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోగలరు. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించగలరు. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోగలరు. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించుటయేగాక మీ పరిచర్య వివరాలూ తెలిపి ప్రచురింపజేసుకోగలరు.

# పితరులు నేర్పిన పాఠాలు



బిషప్.ఎం.ఎ.పాల్

**చ**రిత్ర పుటలను తిరగవేయంగలిగితే ఇశ్రాయేలు ప్రజల మధ్య అద్భుత క్రియలను జరిగించింది దేవుడేనని రుజువు పరచబడినది.

దేవుడు ఎటువంటి కార్యములు చేయగలవాడో ఇశ్రాయేలీయులకు తెలియపరచడంలో గల దేవుని ఉద్దేశ్యమేదనగా ఈ విషయం తరము నుండి తరతరములకు వారు తెలియజేయాలనునదియే. ఒక తరము వారు దీనిని ఎరిగి లేక కొన్ని తరాలవరకు ఇది తెలుసుకొని తరువాత మరిచిపోవాలని కాదు గాని ప్రతి తరము వారు ఈ విషయమును ఎరిగియుండాలనునది దేవుని యొక్క అబీష్టమని కీర్తనాకారుడైన ఆసాపు కీర్తన 78లో తెలియజేస్తున్నాడు. ఇక్కడ ఒకసారి ఆసాపును గురించి వివరములు తెలుసుకొని ముందుకు వెళదాం. "ఆసాపు" అను మాటకు అర్థం "సేకరించువాడు". ఇతడు ఒక లేవీయుడు. యెహోవా మందిరమందు సంగీత సేవకొరకు దావీదు నియమించిన వారిలో "ఆసాపు" కూడా ఒక వ్యక్తియని 1 దినవృత్తాంతముల గ్రంథం 6వ వచనములో చూడగలం. అలాగే 2వ దిన.వృ. 29వ అధ్యాయం 30వ వచనం చూచినట్లయితే అతడు దీర్ఘదర్శియును, కీర్తనలు రచించువానిగాను ఉండుట గమనించగలము. (హిజ్కియా రాజ్యపాలనా కాలంలో రాజ ఉద్యానవలన సంరక్షకుడుగా ఉండెడివాడు – దాస్తా వేజులు వ్రాయువాడు – 18:18)

77వ కీర్తన 1–3 వచనాలలో "నా ఆపత్కాలమందు నేను ప్రభువును వెదకితిని, రాత్రివేళ నా చెయ్యి వెనుకకు తీయకుండా దాచబడి యున్నది. నా ప్రాణము ఓదార్పు పొందనొల్లక యున్నది. దేవుని జ్ఞాపకము చేసికొనినప్పుడు నేను నిట్టూర్పు విడుచు చున్నాను. నేను ధ్యానించునపుడు నా ఆత్మ కృంగిపోవుచున్నది, నీవు నా కన్నులు మూతపడనీయవు, నేను కలవరపడుచూ మాటలాడలేకయున్నాను" అన్న వాక్యములో ఇతడెంత మనో వ్యాకులత చెందియున్నాడో గ్రహించగలం.

"తొల్లిటి దినములను, పూర్వకాల సంవత్సరములను నేను మనస్సునకు తెచ్చుకొందును నేను పాడిన పాట రాత్రియందు జ్ఞాపకము చేసుకొందును. హృదయమున ధ్యానించు కొందును. దేవా, నా ఆత్మ నీ తీర్పు మార్గము శ్రద్ధగా వెదికెను" (కీర్తన 77:5,6). భారభరితమైన హృదయం కలిగియున్న కీర్తనా కారుడైన ఆసాపు ఎవరి దగ్గరనుండీ ఆదరణ పొందుటకు ఇష్టపడలేదు గాని, దేవుడు ఆయా సమయాలలో తన పితరుల కొరకు చేసిన అద్భుతకార్యములను తన అంతరంగమందు జ్ఞాపకము చేసుకొని తన గతాను భవములో ఆయా కాలము లయందు, సమయము లందు తన అనుభవ ములను జాగ్రత్తగా నెమరువేసుకొని ఆద రణను పొందుటను గమనించగలము. కీర్తనాకారుడైన ఆసాపు అద్భుతాలను గూర్చి దివారాత్రలు తలంచుకుంటూ రాత్రి సమయములందు కీర్తనలు రచించి పాడేవాడు.

దేవుడు చేసిన అద్భుత కార్యములను బట్టి ఆయన ఎంతటి బలవంతుడో తెలుసుకొని వాటిని దాచిపెట్టకుండా తరతరములకూ తెలియజేయబడు చుండుటకు గాను హృదయంతరంగమందు గొప్ప భారము కలిగి స్తుతిచెల్లించుట యందు నిమగ్నమై యున్నవాడు.

"నా జనులారా! నా బోధకు చెవియొగ్గుడి. నా నోటి మాటకు చెవి యొగ్గుడి. నేను నోరు తెరచి ఉపమానము చెప్పెదను. పూర్వకాలపు గూఢవాక్యములను నేను తెలియజెప్పెదను. మాకు తెలిసిన సంగతులను, మా పితరులు మాకు వివరించిన సంగతులను చెప్పెదను. యెహోవా స్తోత్రర్హక్రియలను ఆయన బలమును ఆయన చెసిన ఆశ్చర్యకార్యములను దాచకుండా వాటిని వారి పిల్లలకు మేము చెపెదము. రాబోవు తరములో పుట్టబోవు పిల్లలు దానినెరుగునట్లును వారు లేచి తమ పిల్లలకు దానిని వివరించునట్లును, మీరునూ దేవునియందు నిరీక్షణగలవారై దేవుని క్రియలను మరువకయుండి, యదార్థహృదయులు కాక, దేవుని విషయమై స్థిరమైన మనస్సు లేనివారై తమ పితరులవలె తిరుగబడకయు, మూర్ఖతయు, తిరుగుబాటునుగల, ఆ తరమును పోలియుండకయు వారు ఆయన ఆజ్ఞలను గైకొనునట్లును, ఆయన యాకోబు సంతతికి శాశనములను నియమించెను. ఇశ్రాయేలు సంతతికి ధర్మశాస్త్రము అనుగ్రహించెను. మన పితరులు తమ పుత్రులను దానిని తెలుపవలెనని వారికాజ్ఞాపించెను" (కీర్తన 78:1–8)

దేవుని ఇశ్రాయేలు దేశమందు తన పితరులకు ఏమి ఆజ్ఞాపనించాడో, దాని కొరకు సాక్షిగా యుండుటకు యాకోబును స్థిరపరిచాడు. అదేమిటంటే "వారి పిల్లలకు తెలియజేయుట" (నీవు నీ యింట కూర్చుండునపుడు, త్రోవను నడుచునపుడును, పండుకొనునపుడు, లేచునపుడు వాటిని గూర్చి మాటలాడుచు వాటిని మీ పిల్లలకు నేర్పి... ద్వితీ. 11:19). ఈ అరణ్యములో దేవుడు భోజనము సిద్ధపరచగలడాయనుచూ వారు దేవునికి విరోధముగా మాటలాడిరి. ఆయన బండను కొట్టగా నీరు ఉబికెను. నీళ్ళు కాలువలై పారెను. ఆయన ఆహారము ఇయ్యగలడా? ఆయన తన ప్రజలకు మాంసము సిద్ధపరచగలడా? అని వారు చెప్పుకొనిరి. యెహోవా ఈ మాట విని కోపగించెను. యాకోబు సంతతిని హరించివేయుటకు కోపము పుట్టెను (కీర్తన 78:19–21). దీనికి కారణం ఇశ్రాయేలు ప్రజలకు దేవుడు ఏమి చేశారో మరిచిపోయారు? బండలో నంఉడి ఆయన నీటి కాలువలను రప్పించెను. నదులవలె నీళ్ళు ప్రవహింపజేసెను. అయినను వారు ఆయనకు విరోధముగా ఇంకను పాపము చేయుచునే వచ్చిరి. అడవిలో మహోన్నతుని మీద తిరుగబడిరి. వారు తమ ఆశకొలది ఆహారమునడుగుచూ తమ హృదయములలో దేవుని శోధించిరి" (కీర్తన 78:11–18)

ఇశ్రాయేలు జనాంగమును బానిసత్వపు కోరల నుండి విమోచించుటకు వినియోగించిన దేవుని విధానము అద్భుతమైనది. 400 సంవత్సరముల బానిసత్యము నుండి వారిని విమోచించుటకు దేవుడు ఏయే అద్భుత, ఆశ్చర్యకార్యాలు చేసియున్నాడో అవి తరతరములకూ తెలియజేయబడాలి. వాటియందొక కార్యమేదనగా ఎఱ్ఱసముద్రమును రెండుపాయలుగా చీల్చి, వాటి మధ్య ఆరిన నేలను చేసి, దానిగుండా ఇశ్రాయేలు ప్రజలను శత్రువుల చేతినుండి బయటికి రప్పించి, శతృశేషం లేకుండా ఆ సముద్రంలోనే హతమార్చుట. ఎంత అద్భుతం? ఇది దేవునికే సాధ్యం.

40 సంవత్సరములు అరణ్య ప్రయాణంలో లక్షలాది ప్రజలకు సమృద్ధియైన ఆహారం. జలమును ఇచ్చుచూ ఆయనే స్వయంగా వారి అవసములను తీర్చువానిగా మారిపోవడం. ఎంత ఆశ్చర్యం?

ఇటువంటి అద్భుత, ఆశ్చర్య క్రియలను మరచిపోతే వచ్చే నష్టం. " యెహోవా కార్యములను వారు లక్ష్యపెట్టరు. ఆయన హస్తకృత్యములను వారు లక్ష్యపెట్టరు. కావున ఆయన వారిని వృద్ధిపరచక నిర్మూలనము చెయును" (కీర్తన 28:5)


"మాకు తెలిసిన సంగతులను మా పితరులు మాకు వివరించన సంగతులను చెప్పెదను" (కీర్తన 78:3) అనే ఆసాపు వంటి హృదయం కలిగిన వారు దేవునికి కావాలి. అలాకాకుండా చెడుతనము చేయుచూ, హృదయ కాఠిన్యము కలిగిన వారిగా యుండుట వలన అనేకమంది వారి బిడ్డల యొక్క భవిష్యత్తునకు నాశనకారకులుగా మారుతున్నారు. "బాలుడు నడువవలసిన త్రోవను వారికి నేర్పుము, వాడు పెద్దవాడైనపుడు దానినుండి తొలగిపోడు" (సామెతలు 22:6)

యేసుక్రీస్తు ప్రభువు నీ జీవితంలో చేసిన అద్భుతం నిన్ను రక్షించి రూపాంతరపరచుచుండడం. ఈ అనుభవాలను నీలోనే దాచుకొనకుండా అనేకులతో పంచుకుంటూ ముందుకు సాగాలి. ఆగిపోకూడదు. ఆమేన్!

కనుక రాబోవు తరములవారిని సత్యమునందు స్థిరపచుట యందు శ్రద్ధవహించవలసిన బాధ్యత మనై ఉన్నది. దీని మూలముగా రానైయున్న తరములు అభివృద్ధి, ఆశీర్వాదము, అభ్యుదయములను వారి స్వంతం చేసుకొని వాటిని అనేక తరాలకు పంచిపెట్టుటలో భాగస్వాములు కాగలరు.

## బాప్తిస్మము విలువను గ్రహింపలేనివారు!

**స**ంఘాలు మారినప్పుడు, డబ్బులిచ్చే దొరలు మిషనరీలు మారినప్పుడు, యెరూషలేము యాత్రకు వెళ్లినప్పుడు, వివాహ సందర్భాల్లోను, డబ్బుల కోసము, ఇతరేతర అవసరాల కొరకో బాప్తిస్మాలు తీసుకున్నవారు ఎక్కువైపోతున్నారు. అన్నిసార్లు బాప్తిస్మం తీసుకొనుట లేఖన వ్యతిరేకం. అది దేవునిలో భ్రష్టత్వం. ఈ విషయాలు క్రైస్తవుల్లో చర్చలకు దారితీస్తున్నాయి. సత్యమేంటోనన్న వివరణ త్వరలో... చదవండి! చదివించండి!! భ్రష్టులతో శుభమని చెప్పకండి!!! – **బ్రదర్ వైకెయార్**



**బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను పటాపంచలుగావించే... దుర్భోధకులకు చెక్ పెట్టే....?! అనేక మర్మగర్భ వాక్య సారాంశాలు సులువుగా నేర్పే...**

**'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా '**

## దప్పిక

**ద**ప్పిగొన్నట్లు పరిశుద్ధ గ్రంథంలో కొన్ని చోట్ల చదువుతుంటాం. ఎలా దప్పితీర్చుకొన్నదీ చదువగలం. ఆయా విషయాల్లో కొన్నిటిని చదువుతూ గ్రహించుకుందాం!

<u>సమ్సోను దప్పిక :</u> న్యాయాధిపతులు గ్రంథంలో సమ్సోనును గూర్చి వ్రాయబడిందాన్ని చూద్దాం..... గాడిదె దవడ యెముకతో సమ్సోను వెయ్యిమందిని చంపిన తర్వాత దప్పిగొన్నట్లు ఉంది. అతడు యుద్ధంలో అలసినవాడై మిక్కిలి దప్పిగొని యెహోవాకు ప్రార్థించాడు. మొర్రపెట్టాడు.

**యెహోవాకు మొర్రపెట్టి – నీవు 'నీసేవకుని' చేతి వలన ఈ గొప్ప రక్షణను దయచేసిన తరువాత నేనిప్పుడు దప్పిచేతను చచ్చి, సున్నతి పొందనివారి చేతిలోకి పడవలెనా? అని వేడుకొనగా దేవుడు లేహీలోనున్న ఒక గోతిని చీల్చెను, దాని నుండి నీళ్లు బయలుదేరెను. అతడు త్రాగిన తరువాత ప్రాణము తెప్పరిల్లి బ్రతికెను.** ★

పై వాక్యభావం మనం గ్రహిస్తే... ప్రభువైన యేసు సిలువపై జరిగించిన కార్యంలో కొంత గుర్తురాకమానదు. దాని గురించీ చూద్దాం. ముందుగా సమ్సోను మొర్ర గ్రహించుకుందాం. సమ్సోనుకు విజయాన్ని దేవుడే ఇచ్చాడని గ్రహించాడు. తద్వారా రక్షణలోకి వెళ్లాడు. శత్రువుల చేతిలో చావలేదు. అంతగా కాచి కాపాడిన దేవుడు దప్పిచే చంపుతాడని ఎలా భావించుంటాడు. దానిక్కారంణం అవిశ్వాసమేగా! దేవుని తరపున పోరాడువారికి విశ్వాసమే ఆయుధం. అదెన్నటికీ మరువరాదు. బండను చీల్చి లక్షలాది ఇశ్రాయేలీయులకు నీరిచ్చినట్లు సమ్సోనుకు తెలియదంటే నమ్మలేం. ఎందుకంటే ఇశ్రాయేలీయుల తల్లిదండ్రులు వారి బిడ్డలకు చినాటి నుండే దేవుని ఆజ్ఞలను నేర్పుతూ పెంచాలని దేవుడు కట్టడ విధించారు. సమ్సోను తల్లిదండ్రులు భక్తి పరులే. కాబట్టే సమ్సోనును దేవుడు వారికి న్యాయాధిపతిగా నియమించారు. సమ్సోను తర్వాత మాట.... సున్నతి పొందని వారి చేతిలో పడవలెనా? అంత గొప్ప జయాన్నిచ్చిన దేవుడు చంపి, చచ్చిన తర్వాత అలా చేస్తాడన్న ఆలోచనే దేవుని పిల్లలమైన మనకెవరికీ రానేకూడదు. ఆ ఆలోచన సమ్సోను కొచ్చింది. కానీ సమ్సోను వేడుకొన్నట్లు తర్వాత వ్రాయబడిందాన్ని బట్టి దేవుడు నీళ్లిచ్చి బ్రతికించారు. మనమెట్టి బాధల్లోనున్నా, కొన్ని సమయాల్లో అవిశ్వాసం మనల్ని అధిగమించినా.... 'దేవుని వేడుకొంటే' ఆ వేడుకను ఆమోదించే ప్రేమామయుడే దేవుడని ఎరుగట మనకెంతో మేలుచేస్తుంది. ఇక సిలువపై మన 'ప్రభువైన యేసుక్రీస్తు' జరిగించిన విధానం చూద్దాం.

<u>యేసుదప్పిక :</u> జీవజలములనిస్తానన్న యేసుకే దప్పికంటే నమశక్యంగాదు. కానీ అది నిజం! ఆయన సిలువపై పలికినట్లు దప్పిగొనుచున్నానని వ్రాయబడిందాన్నే అనేకులు చదువుతూ బోధిస్తున్నారే గాని అంతకు ముందున్న వచనం చదివి గ్రహించినవారు తక్కువనిపిస్తుంది. 'లేఖనం నెరవేరునట్లు' అని వ్రాయబడిందాన్ని గూర్చి ఆలోచించి బోధించువారే క్రమంలో బోధించు బోధకులు. యేసు అట్టి స్థితిలోనూ లేఖనం నెరవేర్చుటకే ఇష్టపడ్డారు. అది మనకు మాదిరి. మనకు ఎదురయ్యే శ్రమల్లో చింతించకుండా చింతయావత్తు ఆయనపై వేయాలి. మనయందు ఆయనకున్న ప్రణాళికలే నెరవేరాలని అట్టి స్థితిలో మనమాలోచించగలగాలి. అట్టి వారియందే దేవుడు తన్నుతాను మహిమపరచుకోగలరు. సమ్సోనుకు యేసుకి ఎంత తేడా? ఇద్దరూ శరీరధారులే. దేవునిచే ఏర్పాటు చేయబడిన దేవుని సేవకులే! యేసు నిరంతరం దేవుని చిత్తం తనయందు నెరవేరాలని పరితపించిన వారుగా కన్పడ్తారు లేఖనాల్లో . ఇది మనకే కాదు గాని సర్వలోకులకన్నులకు సంభ్రమాశ్చార్యాలను కల్గించు సంగతి! ఆలోచించి గ్రహించగలవారికి. ఏమంటారు?

# ముళ్లపొదలకు మిడిసిపాటెక్కువ

దేవుని సృష్టి యావత్తుకూ మకుటం లాంటివాడు మానవుడు. ఈ విశ్వమంతటినీ ఏలడానికి, ఆనందించడానికి, ఆ ఆనందాన్ని అందరితో పంచుకోవడానికి మానవున్ని దేవుడు సృష్టించాడు (ఆది 1:28, కీర్తనలు 8:5) కాలక్రమంలో మానవుడు తన ప్రత్యేకతను పోగొట్టుకున్నాడు. మానవునికంటూ దేవుడు ఒక ప్రత్యేక పథాన్ని నిర్దేశించి అందులో అతనికి పరిపూర్ణమైన, నిత్యమైన ఆనందాన్ని దాచిపెట్టాడు. అయితే ఆ పథం నుండి పక్కకు తొలగడంలో ఉన్న క్షణికానందం కోసం మానవుడు దేవుడిచ్చిన నిత్యమైన ఆనందాన్ని, దేవునితో తనకున్న అనుబంధాన్ని పణంగా పెట్టాడు. దైవ మానవ సంబంధాలకు ఆదినుంచి ఇదే ప్రతిబంధకంగా మారింది.


రెవ.టి.ఎ.ప్రభుకిరణ్
హైద్రాబాద్

ఒకసారి అడవిలోని చెట్లు... తమకు రాజుగా ఉండమని ముందుగా ఒక ఒలీవచెట్టును, తరువాత అంజూరపు చెట్టును, ద్రాక్ష చెట్టునూ అడిగాయి. ఇశ్రాయేల్‌లో ఈ మూడూ అతి ముఖ్యమైన చెట్లు, ఈ చెట్లు లేకుండా అక్కడి ప్రజల దైనందిన జీవితాన్ని ఊహించుకోలేం. ఆ చెట్లు అదే జవాబు చెప్పాయి. దేవునికి, ప్రజలకు ఆనందాన్ని పంచి ప్రజల సంక్షేమానికి పాటువడే బాధ్యతను పక్కనపెట్టి, రాజరికాన్ని చేపట్టడం వీలుకాదన్నాయి. విధిలేక ఆ చెట్లు ఒక ముళ్ళపొదను ఆశ్రయించి తమకు రాజుగా ఉండమని కోరగా, ఎడారిలో అత్యంత దీనస్థితిలో ఉన్న ముళ్ళ పొదకు అనుకోకుండా వచ్చిన ఈ నడమంత్రపు అవకాశంతో కళ్ళు నెత్తికెక్కాయి. మీరంతా నా నీడను ఆశ్రయించకపోతే మిమ్మల్నే కాదు, అడవినంతటినీ కాల్చివేస్తానంటూ విర్రవీగిపోయింది. ఎడారిలో ముళ్లపొదదే నీడలేని బతుకైతే, అది మరొకరికి నీడనివ్వగలదా? మధురమైన ఫలాలనివ్వగల మహావృక్షాలు మాకెందుకులే అని పక్కకు తప్పుకుంటే, సంఘంలో ముళ్లపొదలదే అరాచకమైపోతుంది. ముళ్ళపొదలు ఫలాలను ఇవ్వలేవు. కాని అడవిని తగలబెట్టడం వంటి విధ్వంసక శక్తుల్ని మాత్రం బోలెడు కలిగి ఉంటాయి (నిర్గమ 22:6, మత్తయి 13:7).

అర్థవంతమైన జీవితం కలిగి ఉండాల్సిన విశ్వాసులు ఉన్నట్టుండి ముళ్ళపొదలుగా మారి మిడిసిపడటం కూడా మనం నిత్యం గమనించే ఒక సత్యం. గర్వం, అతిశయం వంటి అవలక్షణాలు నాశనానికి నడిపించే దారులని తెలిసీ అదే బాటను ఎంచుకున్న వారికి ఈ ఉపమానం ఒక హెచ్చరిక. సాత్వికత్వం, సౌశీల్యం ఫలాలుగా ఉన్న జీవితం అనునిత్యం ప్రభువును కలిగి పచ్చగా ఉంటుంది. ఎన్నటికీ తరగని ఫలాలు వారి ద్వారా లోకానికి అందుతాయి. ముళ్ళపొదలు ఎంత మిడిసిపడినా వాటికి విలువలేదు. మహావృక్షాలనుకొని భ్రమపడినవారు ఉన్నట్టుండి ముళ్ళపొదలుగా సాక్షాత్కరించడం, మహనీయులనుకున్న వాళ్ళు వట్టి మట్టికాళ్ళ ప్రతిమలని తేలడం మనం జీర్ణించుకోలేని విషయం. అయితే ఆ ముళ్ళపొదల మధ్యే దేవుడు తనవారిని నిలబెడతాడు. వారే సంఘం, సౌవార్తిక చరిత్రను తిరగరాస్తారు.

# వీరముష్టోళ్లు?!

## ఆనాథాశ్రమాల పేరిట విలాసాలు వెలగబెడుతున్న మిషనరీలు!

ఆనాథపిల్లల పెంపకంపేరున విదేశీ స్వదేశీయుల ధనం దండుకుంటూ అందుకు తగిన విధంగా వారి ఆలనా పాలనా చూడక విలాసాలు వెలగ బెడుతున్న ప్రతి వారూ దౌర్భాగ్యులే. ఏ దిక్కూలేని పిల్లలకు పట్టెడన్నం పెట్టి చదివించండర్రా అని దాతలు ఉదారంగా డబ్బులిస్తే... వాటిని ఆ పిల్లల అన్నవస్త్ర చదువులకు ఉపయోగించక దోచుకుం టున్నవారు దౌర్భాగ్యులు కారా? అసలే ముష్టి (దానం) అందులో వీర ముష్టి వీళ్లది కాదా అంటున్న అనేక మందికి అట్టి శరణాలయాల నిర్వాహకులు ఏం చెబుతారు? నిర్భయంగా జవాబివ్వగలరా? ఇస్తేనే దేవునివారు. ఇవ్వని వారందరూ సాతాను పిల్లలే! ఇది క్రైస్తవనాయకుల, కాపర్ల ఆధ్వర్యంలో నడిపింప బడుతున్న శరణాలయాలపై రాష్ట్రవ్యాప్తంగా విశ్వాసుల్లో జరుగుతున్న చర్చల సారాంశం. అలాంటివారిని ప్రశ్నించాలి, వారి మోసాల్ని అరికట్టాలి. పట్టి ప్రభుత్వాలకు అప్పగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఏమంటారు?

– బ్రదర్ వైకెయార్, హోలీ బైబ్లిసిస్ట్.

# భూత వైద్యుడు


డా.పి.బి.మనోహర్
తెనాలి

జాన్ ప్యాటన్ గారు సౌత్ సీ ఐలాండ్స్‌లో సువార్త ప్రకటించుటకు వెళ్లారు. అక్కడి ప్రజలు ఎవరూ సువార్తను వినలేదు. ఆ ఊరిలో ఉండే ముగ్గురు భూత వైద్యులు తమకు మాంత్రిక శక్తులు ఉన్నవని ప్రజలను భ్రమ పెట్టుచూ తమ పబ్బం గడుపుకునేవారు. ప్యాటన్ గారు వెళ్లుట వలన వారి వృత్తికి దెబ్బ తగిలినది. అందువల్ల తమ మాంత్రిక శక్తి చేత ఆదివారము లోపు ప్యాటన్‌ను చంపుతామని అందరి ముందు ప్రతిజ్ఞ చేసారు.

ప్యాటన్ గారిపై మంత్రము ప్రయోగించుటకు అతడు ఎంగిలి చేసిన పండ్లు కావాలని కోరారు. దానికి సమ్మతించి మూడు అరటి పండ్లను కొంచెము కొరికి ఆ ముగ్గురికి ఇచ్చారు.

వారు దానితో మంత్ర ప్రయోగము చేసారు. ఆదివారము ఉదయము ప్యాటన్ గారు చిరునవ్వుతో ఆ గ్రామములోకి ప్రవేశించారు. ప్రజలంతా ఆశ్చర్యముతో ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు. గ్రామ పెద్దలు మాంత్రికులను సమీపించి మీరెందుకు ఆ తెల్ల దొరను చంపలేకపోయారు? అని ప్రశ్నించారు. వారు 'మేము అన్నీ మంత్రములు ప్రయోగించినాము. ఆ తెల్ల దొర దేవుడు మా దేవతల కంటే శక్తిగలవాడు. అందువలన అతనిని చంపలేకపోయాము" అన్నారు. ఈ సంఘటన తరువాత ప్యాటన్ గారి పరపతి పెరిగింది. ఆయన చెప్పే దేవునికి భయపడుట ప్రారంభించారు. అనేకులు ప్రభువును రక్షకునిగా అంగీకరించారు.


They shall become one flesh
Christian Marriage Bureau
a part of
SAM KUMAR INTERNATIONAL MINISTRIES

క్రైస్తవ వివాహ సంబంధాల పరిచయం
మీ ముద్దుల కుమార్తెను అపురూపముగా చూసే వరునికొరకు వెతుకుతున్నారా?
మీ ఇంటి పేరు నిలిపే మీ కుమారునికి అనువైన వధువు కోసం వెతుకుతున్నారా?

అయితే మమ్ములను సంప్రదించండి.

దేవుని పరిచర్యలో భాగముగా వందలాది వివాహము చేసి అనేక కుటుంబాలను కట్టి అనేకమందికి ఆశీర్వాదకారణముగా నిలిచి అలుపెరుగని దైవ పరిచర్య చేయుచున్న బిషప్ శామ్‌కుమార్ గారి పరిచర్యలో దిగ్విజయముగా నడుచుచున్న ఈ మ్యారేజి బ్యూరోను సంప్రదించండి.

మీ కుటుంబానికి అన్ని విధములా సరిపడ్డ వధువు/వరుల కోసం ప్రార్థిస్తాము. ప్రయత్నిస్తాము.

మా ప్రత్యేకతలు :
- మీ పిల్లల విషయములు, మీ విషయములు గోప్యముగా ఉంచబడును.
- ప్రార్థనా పూర్వకంగా తక్కువ కాలవ్యవధిలో మంచి సంబంధాలను పరిచయం చేయబడును.
- మీ పిల్లల జీవితము కొరకు దైవజనులు మరియు ప్రార్థనా గోపురం వారు ప్రార్థించెదరు.
- విదేశాలలో ఉన్న వారికి కూడా మంచి సంబంధములు పరిచయం చేయుట మా ప్రత్యేకత

పెళ్ళికి సిద్ధమైన మీ కుమారుని/కుమార్తె వివరములు మరియు 3 ఫోటోలను వెంటనే మా మ్యారేజ్ బ్యూరో నెంబర్ 95 81 41 31 15 కు Whatsapp చేయండి.




www.samkumar.org.in

## బాప్టిస్ట్ సంఘాల్లో గొడవలు!
జూలై 'క్రైస్తవనాడు'లో

Raj 'n' Raj's Charitable Trust
Regd. No. : 297/2016

రాజ్ 'ఎన్' రాజ్స్ ఛారిటబుల్ ట్రస్ట్ రి.నెం.: 297/2016



మాకున్నంతలోనే అవసరాల్లో ఉన్న ఎందరికో సహకరించుట మొదట్నుంచి మాకు అలవాటు. ప్రభువైన యేసు కృపవల్ల దేవుని దయతో క్రీ.శ.2006లో 'క్రైస్తవనాడు' పేపరు ప్రారంభమైంది. అప్పట్నుంచి దేవుని దయ మనుష్యుల దయతో 'క్రైస్తవనాడు' వర్థిల్లుతూనే ఉంది. అలా వర్థిల్లినకొలదీ సేవా కార్యక్రమాలు పెంచుకొంటూ వచ్చాం. ఇకపై ఆ యా కార్యక్రమాలు మరింత విస్తరించేందుకు శ్రీమతి మంగమ్మ ఫౌండర్‌గా ప్రారంభమైనదే "రాజ్ 'ఎన్' రాజ్స్ ఛారిటబుల్ ట్రస్ట్" అని సవినయంగా అందరికీ తెలియజేస్తున్నాం. ఈ ట్రస్ట్‌కు ఎవరు ఎటువంటి సహకారమందించినా ఆ యా సహకారాలు అవి అందాల్సినవారికి నేరుగా.. సక్రమంగా.. అందేట్లు చేయడమే మాకోలక్ష్యం. అందుకు మా ప్రయత్నం మేం చేస్తాం. మీ కుటుంబ ప్రార్థనా సహకారాలు ఆ పనిలో మాకెంతో తోడ్పడగలవు. మేం ఏ కార్యక్రమం జరిపినా అది దేవునికి మహిమ తెచ్చేట్లు, సహకారం పొందేవారు సంతోషించేట్లు, ట్రస్ట్‌కు సహకరించేవారు మెచ్చేట్లు, తద్వారా అందరూ దైవాశీర్వాదాలు పొందేట్లుండాలన్నది మా ఆశ. అందుకే మీ ప్రార్థనలు కోరుతున్నాం. వీలునుబట్టి మరిన్ని విషయాలను మీతో పంచుకొంటూనే ఉంటాం. యేసు కృపలో మనందరి తండ్రియైన దేవుడే సాక్షిగా.. ప్రభుసేవలో.. ప్రజాసేవలో..


మీరు అభిమానించే మరియు మీకోసం కుటుంబ ప్రార్థనలో ప్రతిదినం గుర్తుచేసుకొనే.. - బ్రదర్ వైకెయార్ & ఫ్యామిలీ, తెలుగు రాష్ట్రాలు.

Website : rajnrajscharitabletrust.weebly.com
Email : rajnrajscharitabletrust@gmail.com

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

# ప్రకటన గ్రంథము 27

**'ప్రకటన గ్రంథం' పై వివరణలు ఇప్పటివరకు మీరు రకరకాలుగా వినుంటారు! అందుకు సంబంధించి ఓ వివరణ సీనియర్ పాస్టర్ ఎ.యం.అబ్రహాంగారి కలం నుంచి 'క్రైస్తవనాడు'కు ప్రత్యేకం!**



తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లాలో నివాసముంటున్న **పాస్టర్ ఎ.యం.అబ్రహాము** గారు ఏడు పదుల వయసులోనూ నిత్యం పరిశుద్ధగ్రంథాన్ని ధ్యానిస్తూ.. రచనలు చేస్తూనే ఉంటారు. సత్యాన్ని ఉన్నదున్నట్లు సమాజానికి అందించాలన్న ఆశయాన్ని పుష్కలంగా కలిగిన సీనియర్ పాస్టర్ రెవ.అబ్రహాము గారు అనుట అతిశయోక్తికాదు. వీరెంతో అనుభవజ్ఞులు.. నిగర్వి. అది వారింటికి వెళ్లేవాళ్లకి స్పష్టంగా కనబడుతుంది. వారి ఇతర రచనలు కూడా దీని తరువాత పాఠకులు చదువగలరు **– ఎడిటర్.**

11:12 నందు ఈ ఇద్దరు సాక్షులు పునరుత్థానము పొందిన తరువాత ఇక్కడికి ఎక్కి రండని పరలోకము నుండి గొప్ప స్వరము తమతో వారు విని మేఘారూఢులై పరలోకమునకు ఆరోహణమైరి, ఇక్కడికి ఎక్కిరమ్ము అను మాట 4:1 లో యోహాను కూడ వినుట గమనార్హము. ఇద్దరుసాక్షులు మహిమ పునరుత్థానము పొందుకొని పరలోకమునకు ఆరోహణమై యున్నారు. ఇట్టి మహిమ పునరుత్థానము పొందుకొని పరలోకమునకు ఆరోహణమగుట 5 పర్యాయములు లేక 5 ఘటములుగా బైబిలులో క్రింది విధముగా చదువగలము. ఈ 5 ఆరోహణములు మొదటి పునరుత్థానమునకు చెందినది (ప్రకటన 20:5-6)

1. యేసుక్రీస్తు మహిమ పునరుత్థానము పొందుకొనెను మరియు యేసుక్రీస్తు పునరుత్థానము తరువాత అనేక మంది పరిశుద్ధులు కూడ పొందుకున్నారు. (1కొరింథీ 15:20, 15:23, మత్తయి 27:52-53, ఎఫెసీ 4:8-10). వీరు నేడు పరలోకమందు మహిమ శరీరముతో ఉన్నారు.

2. యేసుక్రీస్తు మధ్యాకాశమునకు వచ్చునపుడు ఆయన వారు బ్రతికింపబడుదురు (1కొరింథీ 15:23, 51:54, యోహాను 14:1-3, లూకా 21:34-36, 2కొరింథీ 5:1-8, ఎఫెసీ 5:27, ఫిలిప్పీ3:1, 20:21, 1థెస్స 2:19, 3ం13, 4:13-17, 5:9, 23, 2థెస్స 2:1-7, కొలస్సి 3:4, యాకోబు 5:7-8, 1యోహాను 2:28, 3:2, 1పేతురు 5:4). క్రీస్తునందున్న అందరు అనగా మృతులైనను లేక సజీవులుగా ఉన్నను వారు పరలోకమునకు ఆరోహణమగుదురు. (1థెస్స 4:16-17) అప్పుడు వారు మహిమ శరీరములతో పరలోకమును ప్రవేశించుదురు.

3. మూడవదిగా 144000 మంది ఇశ్రాయేలీయులు వీరు దానియేలు ద్వారా చెప్పబడిన 70వ వారము అనగా చివరి 7 సంవత్సరముల యొక్క మొదటి 3 1/2 సంవత్సరములలో రక్షణ పొందిన ఇశ్రాయేలీయులు (ప్రకటన 7:1-8). ఈ మొదటియొక్క 3 1/2 సంవత్సరముల తరువాత వీరు రూపాంతరము పొందుకొని పరలోకమున ప్రవేశించుదురు (ప్రకటన 12:5 నందు స్త్రీ కనిన మగ శిశువు దేవుని యొద్దకు కొనిపోబడెను అని చూచుచున్నాము. స్త్రీ అనగా ఇశ్రాయేలీయులలో నూతన జన్మ మరియు రక్షణ పొందిన 144000 మంది మొదటి 3 1/2 సంవత్సరముల తరువాత పరలోకమునకు ఆరోహణమయ్యిరి అని అర్థము ఇది వరకు భూమిపై యున్న 144000 మంది తరువాత 14:1-5 వచనములలో వారు పరలోకమందుండుట చదువగలము. (యెషయా 66:7-8, దానియేలు 12:1) ఈ 144000 మంది దేవుని చేత ముద్రించబడిన వారు (ప్రకటన 7:1-8) అనగా వీరు శరీర మరణము పొందక రూపాంతరము పొందుకొని మొదటి 3 1/2 సంవత్సరముల తరువాత పరలోకమందున ప్రవేశించుదురు.

4. ఈ మొదటి 3 1/2 సంవత్సరములో పై చెప్పబడిన 144000 మంది కాకుండ ఇతరుల కూడ రక్షణ పొందుకుంటారు. వీరిలో అనేకులు హతసాక్షులుగా చంపబడుతారు (ప్రకటన 6:9-11) వీరు దేవుని మొఱ్ఱపెట్టు చున్నట్లు 6:10లో చదువగలము. అట్టి సమయమున మిగతా 3 1/2 సంవత్సరములో కూడ అనేక హతసాక్షులుగా చంపబడనైయున్నారు. కనుక అంత వరకు వారు విశ్రమింపవలెనని వారితో చెప్పబడుట గమనించగలము (6:11). అనగా మొదటి 3 1/2 సంవత్సరమలు మరియు తరువాత 3 1/2 సంవత్సరము గతించిన పిమ్మట దేవుడు తీర్పు తీరుస్తాడు. మరియు హతసాక్షులుగా చంపబడిన వారికి పునరుత్థానము మరియు పరలోక ఆరోహణము దేవుడు ఇస్తాడు. (ప్రకటన 7:9-17, 15:2-4, 20:4-6) అనగా ఈ 7 సంవత్సరముల కాలములో హతసాక్షులుగా చంపబడినవారు 7 సంవత్సరముల తరువాత పరలోకమందు గొఱ్ఱెపిల్ల వివాహమందు పాలుపొందుదురు (ప్రకటన 19:1-10). ఆ తరువాత వీరు కూడ క్రీస్తుతో ఈ లోకమునకు దిగి వస్తారు (ప్రకటన 19:11-21, యూదా 14, జెకర్యా 14:5)

5. అయిదవదిగా ఇద్దరు సాక్షులు 7వ సంవత్సరము ముగింపులో క్రీస్తు విరోధిచే చంపబడుతారు. కాని వీరు పునరుత్థానము పొందుకొని పరలోకమునకు ఆరోహణమగుదురు (ప్రకటన 11:7-12). ఇట్లు 5 పర్యాయములుగా రక్షణ పొందినవారు పరలోకమునకు ఆరోహణమగుచున్నారు. కాని వీరందరు మొదటి పునరుత్థానము చెందినవారు (ప్రకటన 20:6) వీరికి రెండవ మరణము లేదు (ప్రకటన 20:6) రక్షణ తృణీకరించిన వారికి రెండవ మరణము ఉన్నది అనగా వీరు అగ్ని గంధములలో మండు గుండములో పడద్రోయబడతారు అదియే రెండవ మరణము (ప్రకటన 21:8)

11:13 నందు ఆ గడియలోనే గొప్ప భూకంపము కలిగెను అని చదువుచున్నాము ఆ గడియ అనగా అనగా 7వ సంవత్సరముల చివరిలో ఇద్దరు సాక్షులు పునరుత్థానము పొందుకొని పరలోకమునకు ఆరోహణమయినపుడు అని అర్థము. ఇదే భూకంపము గురించి 16:17-21 నందు కూడ చిత్రీకరించబడినది. మనుష్యులు భూమి మీద పుట్టినది మొదలుకొని అట్టి మహాభూకంపము కలుగలేదు అని 16:18 లో ఈ భూకంపము గురించి వ్రాయబడినది. ఈ భూకంపము 7వ దూత తన ఉగ్రత పాత్ర కుమ్మరించునపుడు సంభవించును అని 16:17 నందు గమనించగలము. ఈ భూకంపము కలుగుటకు ముందు సమాప్తమైనది అను గొప్ప స్వరము దేవుని సింహాసనము నుండి బయలుదేరెను అని 16:17లో చదువగలము. అనగా యేసుక్రీస్తు ఈ లోకమును 1000 సంవత్సరములు పరిపాలించుటకు తిరిగివస్తాడు ఈ రాకడకు ముందుఏమేమి సంభవించవలెనని లేఖనములలో వ్రాయబడినవో అవి అన్నియు సమాప్తమాయెను అని అర్థము.

11:13 నందు ఈ భూకంపము వలన ఏడు వేల మంది చచ్చిరి అని చదువుచున్నాము. అనగా ఏలియ మరియు హనోకులు పరలోకమునకు ఆరోహణమయినపుడు 7000 మంది చనిపోయిరి, అయితే 1రాజులు 19:20 నందు అనగా ఏలీయ దినములలో దేవుడు తన కొరకు 7000 మందిని కాపాడుకున్నాడు అనునది గమనార్హము. 11:13 నందు సంభవించిన మహా భూకంపము వలన జరుగుసంగతులు 18:1-24 నందు కూడ మనము చదువగలము.

11:14 నందు రెండవ శ్రమ గతించెను, ఇదిగో మూడవ శ్రమ త్వరగా వచ్చుచున్నది అని చదువుచున్నాము అనగా 8:13 నందు రాబోవు మూడ శ్రమల గురించి భూనివాసులకు అయ్యో, అయ్యో, అయ్యో అని చదువుచున్నాము. అనగా మొదటి శ్రమ మొదటి అయ్యో, మరియు రెండవ శ్రమ రెండవ అయ్యో, మూడవ శ్రమ మూడవ అయ్యో అయియున్నది. ఇందులోని మొదటి రెండు శ్రమలు గతించినవి ఇక మూడవ శ్రమ రానున్నది 11:14 నందలి భావము. మొదటి శ్రమ అయిదవ బూర ఊదినపుడు సంభవించినది (9:1-12) మరియు రెండవ శ్రమ ఆరవ బూర ఊదినపుడు సంభవించెను (9:14-21) ఆ తరువాత 10:1 నుండి 11:14 వరకు మధ్యంతరమగా ఇతర సంగతులను దేవుడు మనకు పరిచయము చేయుచున్నాడు. ఆ తరువాత 7వ బూర ఊదునపుడు మూడవ శ్రమ అనగా మూడవ అయ్యో అనునంతటి శ్రమ సంభవించును. ఈ 7వ బూర ఊదునపుడుఏమేమి సంభవించునో వాటి గురించి 11:15-13:18 వరకు వివరించబడినది. 7వ బూర ఊదునపుడు ముఖ్యముగా సాతానుడు పరలోకము నుండి భూమి మీద పడద్రోయబడియున్నాడు (12:12) అనగా సాతానుడు నేరుగా భూమిపై పడద్రోయబడినందున్న భూనివాసులకు ఇది మూడవ అయ్యో అయియున్నది.

11:15 నందు దూత బూర ఊదుట చదువుచున్నాము కాని ఇందుకు 10:7వ వచనము చదువాలి. 10:7 నందు ఏడవ దూత పలుకు దినములలో అతడు బూర ఊదబోవు చుండగా దేవుడు తన దాసులగు ప్రవక్తలకు తెలిపిన ప్రకారము దేవుని మర్మము సమాప్తమగునని చదువుచున్నాము. 7వ దూత బూర ఊదునపుడు జరుగు ఊదునపుడు జరుగు 12 సంగతుల గురించి 11:15 నుండి 13:18 వరకు చదువగలము. ఈ 12 సంగతులు దిగువ వ్రాయబడినవి .

1. పరలోకములో ఒక ప్రకటన ప్రకటించబడును (11:15)
2. పరలోకమందున 24గురు పెద్దలు చెప్పుచున్న 6 విషయములు 11:16-18లో చదువగలము.
3. పరలోకమున దేవుని ఆలయము తెరువబడెను (11:19)
4. సూర్యుని ధరించిన స్త్రీ ప్రసవవేదన పడుచుండుట (12:1-2)
5. ఘటసర్పము మగశిశువుపై దాడి చేయుట (12:3-4)
6. మగశిశువు దేవుని యొద్దకు ఆరోహణ మగుట (12:5)
7. స్త్రీ అరణ్యమునకు పారిపోవుట (12:6, 12:14)
8. పరలోకమందు యుద్ధముజరుగుట మరియు సాతానుడు పడద్రోయబడుట (12:7-12)
9. ఘటసర్పము స్త్రీ పై దాడి చేయుట (12:13-16)
10. ఘటసర్పము స్త్రీ సంతానముపై యుద్ధము చేయుట (12:17)
11. సముద్రములో నుండి క్రూరమృగము బయలుదేరుట (13:1-10)
12. భూమిలో నుండి మరియొక క్రూరమృగము పైకి వచ్చుట (13:11-18) ఈ 7వ దూత బూర ఊదుట 7 సంవత్సరముల నడిమిలో జరుగునవి మనము గమనించాలి. ఇందుకు ఈ దిగువ విషయములు దానిని ఋజువు పరచగలవు.

1. ఈ అధ్యాయము అనగా 11వ అధ్యాయము ప్రారంభములో 11:2 నందు 42 నెలలు అన్యజనులు పరిశుద్ధ పట్టణమును కాలుతో త్రొక్కుదురు అని వ్రాయబడినది అనగా అవి చివరి 3 1/2 సంవత్సరములు. 11:15 లో ఏడవ దూత బూర ఊదుచున్నాడు. ఆకని తదుపరి 13:5 నందు క్రూరమృగము (క్రీస్తు విరోధి) అధికారము కలిగియున్నట్లు చదువుచున్నాము.

2. 11:3 నందు ఇద్దరు సాక్షులు 1260 దినములు ప్రవచింతురు అని చదువుచున్నాము. మరియు 12:16 నందు 260 దినములు స్త్రీని (అనగా ఇశ్రాయేలు ప్రజలను) దేవుడు కాపాడుచున్నాడు. 1260 రోజులు అనగా 3 1/2 సంవత్సరములు అరణ్యములో దేవుడు కాపాడుచున్నాడు.

3. 12:14 నందు స్త్రీ (ఇశ్రాయేలు ప్రజలు) ని ఒక కాలము, కాలములు మరియు అర్థకాలము అనగా 3 1/2 సంవత్సరములు దేవుడు కాపాడి పోషించుచున్నాడు. దానియేలు 7:25 నందు అరణ్యమునకు పోనట్టి మిగతా ఇశ్రాయేలు ప్రజలను క్రీస్తు విరోధి ఒక కాలము, కాలములు మరియు అర్థకాలము నలుగగొట్టుచున్నాడు (ప్రకటన 12:17). ఈ 31/2 సంవత్సరముల తరువాత దానియేలు 7:25-26 నందు అతని అధికారము కొట్టి వేయబడుననియు మరియు మహోన్నతుని పరిశుద్ధులు రాజ్యము చేయుదురని గమనించగలము. ఇందును బట్టి 12:14 నందు చెప్పబడిన చివరి 3 1/2 సంవత్సరములై ఉన్నవి. ఇట్లు 11:15 నందు బూర ఊదిన తరువాత 3 1/2 సంవత్సరములు మిగిలియుండును 7వ దూత బూర ఊదిన తరువాత 3 1/2 సంవత్సరములు మిగిలి యుండును. కనుక 7వ దూత బూర ఊదుట 7వ సంవత్సరముల నడిమిలో ఉండును.

4. దానియేలు 9:27 నందుక్రీస్తు విరోధి ఒక వారము (అనగా 7 సంవత్సరములు) వరకు నిబంధన స్థిరపరచి చివరి 3 1/2 సంవత్సరములు బలిని నైవేద్యమును నిలిపి వేసి ఇశ్రాయేలు ప్రజలను శ్రమల పాలు చేయును అని గమనించుచున్నాము. దానియేలు 12:7 నందు ఒక కాలము, కాలములు మరియు అర్థ కాలము తరువాత సకల సంగతులు సమాప్తమగును అని చదువుచున్నాము. అనగా ఈ మహ శ్రమలు చివరి 31/2 సంవత్సరములలో ఉండును అని గ్రహించగలము. ఇట్లు 11:15 నందు 7వ దూత బూర ఊదిన తరువాత 3 1/2 సంవత్సరముల కాలము మిగిలి యుండుట చదువగలము (12:6, 12:14). కనుక గొఱ్ఱెపిల్ల గ్రంథము యొక్క 7 ముద్రలు విప్పుట మరియు మొదటి ఆరు దూతలు తమతమ బూరలు ఊదుట మొదటి 3 1/2 సంవత్సరములో సంభవించునని గ్రహించగలము.

**(28వ భాగం తదుపరి 'క్రైస్తవనాడు'లో)**

# నిన్ను అత్యధికముగా అభివృద్ధి పొందించెదను

- ఆదికాం.17:2

దేవుడు అబ్రాహాముకు ఇచ్చిన వాగ్దానమిది. అందరికీ అభివృద్ధి చెందాలనే ఆశ ఉంటుంది. ముఖ్యంగా వృత్తుల్లో ఉండేవారు వారి ఆర్డర్స్ ఎక్కువ కావాలని ఆశిస్తారు. కొందరు మా వృత్తి ఏ విధంగా అభివృద్ధి చెందుతుంది? మేము 10 సంవత్సరముల క్రితము ఏ విధముగా ఉన్నామో, ఇప్పుడు అలాగే ఉన్నాము. 20 సంవత్సరముల క్రితము ఏ పెంకుటింట్లో ఉన్నామో, ఇప్పుడూ అదే పెంకుటిల్లు..., అదే కట్టె మంచము..., అదే ఇనుప పెట్టె... అని అంటుంటారు. కాని నీవు అలా కాదు. "నేను నిన్ను అత్యధికముగా అభివృద్ధి పొందించెదను" అనే వాగ్దానము నీకు ఉంది. నీ స్థితిగతులు మారాలంటే, నీ ఉద్యోగములో ప్రమోషన్ రావాలంటే, నీవు పైకి రావాలంటే ఈ వాగ్దానము ఎత్తిపట్టి ప్రార్థించాలి. దేవుడు అబ్రాహాముకు ఈ వాగ్దానమిస్తూ ఒక షరతు పెట్టాడు.



**డా.జాయ్ చెరియన్**
యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్
రాం నగర్, (హైద్రాబాద్)

– "అబ్రాము తొంబదితొమ్మిది యేండ్లవాడైనప్పుడు యెహోవా అతనికి ప్రత్యక్షమై – నేను సర్వశక్తిగల దేవుడను; నా సన్నిధిలో నడుచుచు నిందారహితుడవై యుండుము. నాకును నీకును మధ్య నా నిబంధనను నియమించి నిన్ను అత్యధికముగా అభివృద్ధి పొందించెదనని అతనితో చెప్పెను." – ఆదికాం. 17:1,2

మొదట నీవు దేవుని సన్నిధిలో నడవాలి. రెండవదిగా నిందారహితంగా ఉండాలి. ఆయన సన్నిధిలో సంపూర్ణమైన సంతోషం, నిత్యమైన సుఖం ఉన్నాయి. నీవు ఆయన సన్నిధికి రావాలి మోకరించి ప్రార్థించాలి. ఆయనతో సహవాసం కలిగి నిందారహితంగా ఉండాలి. ఏ మచ్చ, ముడత, కళంకము, డాగు లేని జీవితం జీవించాలి. శుభ్రమైన సీసము గ్లాస్‌లో మంచి నీళ్ళు పోస్తే ఆ నీరు ఎంతో స్వచ్ఛంగా కనబడుతుంది. నేను నా జీవితం అలా స్ఫటికమువలె ఉండాలని కోరుకుంటాను. మనలో ఏ గందరగోళం, గలిబిలి ఉండవద్దు. నాకు స్వచ్ఛమైన జీవితము దయచేయుమని ప్రార్థించాలి. ఇతరులు వ్రేలు పెట్టి చూపేటట్లు నాలో ఏ కపటము, వేషధారణ ఉండొద్దని దేవుని కోరాలి. అప్పుడు నీకు ఈ వాగ్దానఫలం లభిస్తుంది.

ఒంటరియైన నేను ఎలా అభివృద్ధి పొందుతాను? ఏకాకిగా మిగిలిపోయాను. నాకు ఎవరూ లేరు అని నీవు అనుకుంటున్నావా? నేను ఇలా చాలాసార్లు అనుకున్నాను. అప్పుడు నాకు "వారిలో ఒంటరియైన వానిని పదివంతులుగా చేస్తాను; ఎన్నికలేని వారిని బలమైన జనముగా చేస్తాను." (యెషయా 60:22) అనే వాగ్దానము వచ్చింది. ఆలాగుననే దేవుడు నన్ను గొప్పజనముగా చేశాడు. అంతేగాక నేను ప్రతి ఉదయం లేవగానే ఆకాశంతట్టు చూస్తాను. నా దేవుడు ఎంత గొప్ప దేవుడు అని ఆనందిస్తాను. అలా ఎంత సమయం ఆకాశంతట్టు చూసినా నాకు తనివి తీరదు. కన్నులు పెద్దవి చేసి తూర్పు – పడమర, ఉత్తర – దక్షిణ దిక్కులకు చూస్తుంటాను. ఆకాశ మండలములకంటే మిక్కిలి హెచ్చయినవాడు నా యందు ఉన్నాడు. నన్ను అత్యధికముగా ఆశీర్వదిస్తాడు. ఆకాశ నక్షత్రములకంటే విస్తారమైన జనములను ఆయన నాకు ఇస్తాడు. ఆయనను ఆరాధించుటకు ఆకాశమంత స్థలాన్ని ఇస్తాడని విశ్వసిస్తాను. ఒకవేళ నీవు నివసించుటకు ఒకే గది కలిగియున్నావేమో, ఇరుకులోనుండి మొఱ్ఱపెట్టు దేవుడు విశాల స్థలములో నీకు ఉత్తరము ఇస్తాడు.

మనవలె అబ్రాహాముకూడా నేను ఒంటరివాడను, నాకు సంతానము లేదు, నా పరివారములోని దాసుడే నాకు వారసుడు అవుతాడు అని అనుకున్నాడు. అప్పుడు దేవుడు అతన్ని ఆకాశమువైపు చూపిస్తూ నీ సంతానాన్ని ఆకాశ నక్షత్రములవలె చేస్తా నంటున్నాడు.

"ఆయన వెలుపలికి అతని తీసికొని వచ్చి – నీవు ఆకాశమువైపు తేరిచూచి నక్షత్రములను లెక్కించుటకు నీ చేతనైతే లెక్కించుమని చెప్పి – నీ సంతానము ఆలాగవునని చెప్పెను." – ఆదికాం. 15:5

దేవుడు రాత్రివేళ ఆకాశంతట్టు, ఉదయం ఇసుకతట్టు చూపిస్తూ... నీ సంతానము అలా అవుతుందని చెప్పాడు. ఆకాశ నక్షత్రములను, ఇసుక రేణువులను లెక్కించుట మనతరము కాదు. దేవుని తన వాగ్దానము ప్రకారం అబ్రాహాము సంతానాన్ని ఇసుక రేణువులవలె చేసాడు.

దేవుడు అబ్రాహాము సంతానమైన ఇస్సాకును కూడా క్రమక్రమంగా ఆశీర్వదించాడు. "ఇస్సాకు ఆ దేశమందున్నవాడై విత్తనము వేసి ఆ సంవత్సరము నూరంతలు ఫలము పొందెను. యెహోవా అతనిని ఆశీర్వదించెను. గనుక ఆ మనుష్యుడు గొప్పవాడాయెను. అతడు మిక్కిలి గొప్పవాడగువరకు క్రమక్రమముగా అభివృద్ధిపొందుచు వచ్చెను. అతనికి గొఱ్ఱెల ఆస్తియు గొడ్ల ఆస్తియు దాసులు గొప్ప సమూహమును కలిగినందున ఫిలిష్తీయులు అభివృద్ధిని కనుగొన్నారు గనుక అలా చేస్తుంటారు. కావున నీవు బాధపడే అవసరము లేదు. నీ అభివృద్ధినిబట్టి నీవు దేవుని స్తుతించబద్దుడవైయున్నావని జ్ఞాపకం చేసికొని స్తుతిస్తే చాలు.

నిన్ను అత్యధికంగా ఆశీర్వదిస్తాననేది దేవుని వాగ్దానము. తప్పకుండా దేవుడు మనల్ని అభివృద్ధి చేస్తాడు. కాని కొందరికి ఎప్పుడు అభివృద్ధి చెందుతామని అస్తమానం అదే ధ్యాస ఉంటుంది. ఎక్కడ ఫ్లాట్ ఉంది? ఎక్కడ ప్లాట్ దొరుకుతుంది? ఎక్కడ చిట్టీవేయాలి? ఎవరి దగ్గర చిట్టీవేయాలి? అని అడుగుతుంటారు. వారికి ఎప్పుడూ అదే ఉబలాట, ఆత్రుత. నీవు మౌనివై దేవుని నామములు, వాగ్దానములు ధ్యానిస్తే ఆశీర్వాదాలు నీ పాదముల దగ్గర వచ్చి పడతాయి. నేను నీయొద్దకు విచ్చి నిన్ను ఆశీర్వదిస్తాను అని దేవుడు చెప్పాడు. ఇవనీన వదలి ఎప్పుడూ కలవరంతో ఉంటే నీకు ఇటు దైవాశీర్వాదం, అటు నీవు ఆశించినది దొరకదు. దేవుడు ఆశీర్వదిస్తాడంటే నిశ్చయంగా ఆశీర్వదిస్తాడు. నా జీవితములో చూస్తే దేవుడు నా ప్రార్థనలకు అద్భుతముగా జవాబిచ్చాడు తన వాగ్దానములను నాలో నెరవేర్చాడు అంచెలంచెలుగా నన్ను దీవిస్తున్నాడు. అలాగే నిన్ను అభివృద్ధి చేస్తాడు. నీవు బాధపడే అవసరము లేదు. నీవు కేవలము ఆయన సన్నిధిలో నడుస్తూ నిందారహితంగా ఉండు. నిశ్చయముగా ఆయన నిన్ను అభివృద్ధి చేస్తాడు.

# నా నామమును ఉచ్ఛరించుటవలన నేను వారిని ఆశీర్వదించెదను - సంఖ్యాకాం.6:26

తన నామమును నీవు ఉచ్ఛరించుటద్వారా దేవుడు నిన్ను ఆశీర్వదిస్తాడు. నేను "దేవుని వెయ్యి నామములు" సంఘములో బోధించి పుస్తకముగా రూపొందించాను. వెయ్యి నామములను నీవు ఉచ్ఛరించగలిగితే వెయ్యి వాగ్దానములు నీవైపోతాయి. నీవు వాటిని శ్రద్ధగా ధ్యానించుటవలన కేవలం వెయ్యేకాదు పరిశుద్ధ గ్రంథములోని ప్రతి వాగ్దానము, ప్రతి ఆశీర్వాదమును స్వతంత్రించుకుంటావు. తన నామాన్ని నీ నోటితో ఉచ్ఛరించుటవలన యెహోవా నిన్ను ఆశీర్వదిస్తాడు. ఒక రోజున నేను ఒక గంట సమయం దైవజనుడైన మా నాన్నగారి గదిలో గడపాలని, ప్రార్థించాలను వెళ్లాను. నేను అక్కడ కూర్చున్నప్పుడు 'నీ ప్రార్థనలన్నియు నేను సఫలము చేస్తాను. నీవు నా నామమును ఉచ్ఛరించు' అని మెల్లని స్వరం వినబడింది. నేను గంటసేపు దేవుని నామములను ధ్యానపూర్వకంగా ఉచ్ఛరించాలి. ప్రార్థించేటప్పుడు దేవుని నామాలు స్మరణకు తెచ్చుకోవాలి.

"మీరు ఇశ్రాయేలీయులను ఈలాగు దీవింపవలెను. యెహోవా నిన్ను ఆశీర్వదించి నిన్ను కాపాడునుగాక; యెహోవా నీకు తన సన్నిధిని ప్రకాశింపజేసి నిన్ను కరుణించునుగాక; యెహోవా నీమీద తన సన్నిధికాంతి ఉదయింపజేసి నీకు సమాధానము కలుగజేయును గాక అట్లు వారు ఇశ్రాయేలీయులమీద నా నామమును ఉచ్ఛరించుటవలన నేను వారిని ఆశీర్వదించెదను." – సంఖ్యాకాం. 6:23-26

ఇది దేవుడు మోషేకు ఇచ్చిన వాగ్దానము. మోషే సర్వశక్తిగలదేవా! సర్వోన్నతుడా! ఉన్నవాడా! అనువాడా! అని ఆయన నామాలు ఉచ్ఛరించాడేమో గాని మనము ఆయనకంటే ధన్యులము. మనకు "దేవుని వెయ్యి నామములు" ఉన్నాయి. మనము వెయ్యి నామములతో దేవుని స్తుతించే భాగ్యమును కలిగి యున్నాము. కావున అందరూ ఈ పుస్తకమును వెంట ఉంచుకొని ధ్యానించవలెనని, ఉచ్ఛరించి ఆశీర్వాదములు పొందవలెనని తెలియజేయుచున్నాను. కేవలము తన నామమును ఉచ్ఛరించుట ద్వారా దేవుడు నిన్ను ఆశీర్వదిస్తాడు. ఆయన మాట నిశ్చయము.

పరిశుద్ధ గ్రంథములో చూస్తే, దూతలు "పరిశుద్ధుడు, పరిశుద్ధుడు" అను నామమును ఉచ్ఛరిస్తూ దేవుని స్తుతిస్తున్నారు. హగరు 'చూచుచున్న దేవుడు' అను నామముతో ఆయన సహాయమును జ్ఞాపకము చేసికొంది. మరియు రాజైన దావీదు భక్తుడు నాకోట, నాకొండ, నా ఆశ్రయ దుర్గము, నా ఉన్నత శైలము, నా కేడెము, నా దాగుచోటు అనే అనేక నామములతో ఆయనను కొనియాడాడు. అలా నీవు దేవుని నామమును ఉచ్ఛరించుట ద్వారా బహుగా ఆశీర్వదింపబడతావు.

"యెహోవా నామము బలమైన దుర్గము. నీతిమంతుడు అందులోనికి పరుగెత్తి సురక్షితముగా నుండును." – సామెతలు 18:10

ఆయన నామము బలమైన దుర్గము. నీ ఆపదల్లో, శ్రమల్లో, కష్టాల్లో, భయములో ఆయన నామమును ఆశ్రయిస్తే నీవు సురక్షితముగా ఉంటావు.

సాక్ష్యము : మా సంఘములో అన్య కుటుంబములోనుండి రక్షింపబడిన ఒక బిడ్డకు డెలివరీ సమయంలో తీవ్రమైన సమస్య ఎదురైంది. ఉమ్మనీరు (ప్లెసెంటా) తక్కువగా ఉండి లోపల బిడ్డ కదలికలు ఆగిపోయినవి. చివరికి బిడ్డ లోపల విసర్జన చేసిందని, చనిపోయిందని సంతకము తీసుకున్నారట. అప్పుడు ఆమె భర్త నాకు ఫోన్ చేసి విషయం చెప్పి రోదించాడు. నేను ఆ రాత్రి సమయంలో రెండు గంటలు మోకాళ్ళ మీదుండి 'దేవుని వెయ్యి నామములు" ఉచ్ఛరించి స్తుతించాను. అప్పుడు దేవుడు గొప్ప అపాయం నుండి వారిని తప్పించాడు. డెలివరి అయ్యిందని, తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నారని ఫోన్ చేసి తెలిపారు. దేవునికి స్తోత్రం!

సాక్ష్యము : నళిని అనే సహోదరి కుమార్తె కాలిలో బ్లడ్‌క్లాట్ అయి ఎంతగానో బాధపడింది. ఆ పాప జీవితము మందులు వాడాల్సిందే అని డాక్టర్స్ చెప్పారట. అప్పుడు వారు ఆ పాపను మందిరమునకు తీసుకొని వచ్చారు. నేను 'స్వస్థపరచు యెహోవా' అనే నామముతో ప్రార్థించినప్పుడు దేవుడు ఆ పాపము గొప్ప స్వస్థతను ఇచ్చాడు. ఆమె ఇప్పుడు ఏ మందులు వాడడం లేదట. దేవునికి స్తోత్రం!

మరియు వివాహము కానివారు "ఏకాంగులను సంసారులుగా చేయువాడు' అను నామమును, సంతానము లేనివారు 'గర్భము తెరచువాడు' అను నామమును దీర్ఘకాలిక వ్యాధులు, ఇన్ఫెక్షన్లతో బాధపడువారు 'దహించు అగ్ని' అనే నామమును ఉచ్ఛరించి, వ్రాసి, దానిపై చేతులుంచి ప్రార్థించి వారి సమస్యల నుండి విడుదల పొంది ఆశీర్వదింపబడినవారు మా సంఘములో లెక్కకుమించి ఉన్నారు. అలాంటి అనేక సాక్ష్యాలను మేము "యు.పి.ఎఫ్.లో దేవుడు చేసిన అద్భుత కార్యములు" అను పుస్తకములో పొందుపరచాము. కావున మీరు దేవుని నామములను ఉచ్ఛరించి ఆయన మహిమ, ప్రభావములను అనుభవించి ఆశీర్వదింపబడాలని, సాక్ష్యులుగా ఉండాలని, ఈ వాగ్దానఫలం పొందాలని ఆకాంక్షిస్తున్నాను.

## ప్రభు రాకడ అంటూ మేల్కొలిపే సేవకు సాక్షి...

# రెవ.డా.ఈలి మెషెక్ జార్జిరాజు!



**మే 30, విశాఖపట్నం :** స్థానిక కళాభారతి ఆడిటోరియానికి దగ్గరగానున్న మంగాపురం కాలనీలో 'హెబ్రోన్ హౌస్ ఆఫ్ వర్షిప్' పేరుతో సంఘాన్ని స్థాపించారు రెవ.డా.ఈ.ఎం.జార్జిరాజు. ఆయన కడవరకూ ప్రభుసేవలోనే ఉన్నారు. తాను ఈ లోకాన్ని వీడిన సమయాన కూడా సేవకోసమే ప్రయాణంలో ఉన్నారు. ఆయన ప్రభువునందు నిద్రించి నేటికి తొమ్మిదేండ్లు గతించినా ఆయన సేవల్ని మరువలేకున్నారు విశాఖవాసులు.

దశాబ్దాల సేవలో ఆయన ఎందరో క్రీస్తుకి శిష్యుల్ని తయారుచేసారు.. క్రీస్తు శిష్యులుగా సేవలో వారంతా ముందుకు సాగాలని ప్రోత్సహించారు. తన తదనంతరం సేవ ఆగక మున్ముందుకే సాగేట్లు ప్రణాళిక లేసారు.. వాటిని ఆచరణలో చూపారు. విశాఖలోనే కాదుగాని దేశ,విదేశాల్లో సహితం ఆయన సేవలను ఎరిగిన వారున్నారు. నేటికీ వారందరూ ఎదో ఓ సమయాన వారిని గుర్తుచేసుకొంటుంటారు. ఆయన స్థాపించిన స్థానిక సంఘానికి కాపరిగా ఆయన అల్లుడు రెవ.డా.జాన్ సుధాకర్ ఆయన కుమార్తె మెర్సీజాన్‌లు సేవలందిస్తున్నారు. తండ్రికి ఏమాత్రం తగ్గని రీతిన సేవను కొనసాగించడమే కాకుండా అనేకులకు 'సహకారులు'గానూ ఉంటారా దంపతులు.

రెవ.డా.ఈలి మెషెక్ జార్జిరాజు సేవలను మరోసారి గుర్తుచేసుకొంటూ, ఆయన జ్ఞాపకాలను పంచుకున్నారు జ్ఞాపకార్థ కూటమిలో పాల్గొన్నవారు. అందుకు సంబంధించిన చిత్రాలే ఇవి..!










రెవ.రాయ్ థియోఫిలస్, రెవ.జాన్‌సుధాకర్, శ్రీమతి మెర్సీజాన్, శ్రీమతి మేరీ జార్జి రాజుని సత్కరిస్తున్న 'డీప్ స్లీప్ ఫౌండేషన్' వారు, బ్లైండ్ స్కూల్ వ్యవస్థాపకులు రత్నరాజు, ప్రసంగానికి విచ్చేసిన పాస్టర్ జాషువా తదితరులు.

రెవ.డా.జార్జిరాజు శ్రీమతి మేరీ జార్జిరాజుకు సత్కారం









## శ్రీ మైలాబత్తుల రాజరత్నం మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# శ్రీమతి మేరీ రాజరత్నం జ్ఞాపకార్థ కూడిక



ట్రస్ట్ వ్యవస్థాపకులు
**ఎం.కుమార్‌బాబు**

**విశాఖపట్నం :** స్థానిక పెంతెకోస్తు చర్చ్‌లో 'శ్రీ మైలాబత్తుల రాజరత్నం మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్' వ్యవస్థాపకులు ఎం.కుమార్‌బాబు తమ తల్లియైన శ్రీమతి మేరీ రాజరత్నం జ్ఞాపకార్థ కూడికను ఏర్పాటుచేసారు. ట్రినిటి లూథరన్ చర్చ్ కాపరి రెవ.సుదర్శన్ వాక్యమందించారు. తదనంతరం ట్రస్ తరపున ప్రతినెల సహకారం పొందుతున్నవారికి చెక్కులు పంపిణీ చేసారు. విద్యార్థులకు తగువిధంగా సహకరించారు. గత నాలుగున్నర ఏండ్లగా నిర్విరామంగా ట్రస్ట్ కార్యక్రమాలు జరుపుతున్న కుమార్‌బాబును కొనియాడారు హాజరైన అతిథులు, తదితరులు.










Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9866113513. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.